వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 15, జనవరి 2026 16 పేజీలు

# సంక్రాంతి.. సంబురం

## ఇంటి ముంగిళ్లలో డూడూ బసవన్నల కోలాహలం

## వాకిట రంగవల్లుల్లో గొబ్బెమ్మలు



2 లో..

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త: తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి శోభ ఉట్టి పడుతుంది. ప్రతి ఇళ్లల్లో ఇంటిముందు రంగురంగుల ముగ్గులతో వాకిలిని అలంకరించి ఇంటికి కొత్తకళను తీసుకొచ్చారుప్రతి ఏటా జనవరి రెండో వారంలో వచ్చే సంక్రాంతి పండుగను గురువారం ఉమ్మడి జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు. ముచ్చటగా మూడురోజులు జరుపుకునే పెద్ద పండుగా అని కూడా పేర్కొంటారు నగరంలోని ప్రజలు బుధవారం తెల్లవారుజామునే పాత సామాన్లు వేసి భోగి మంటలతో చలిని నుంచి కాపాడుకునే ప్రయత్నం చేశారు. బంధువులు రాకతో పండుగ మరింత రెట్టింపైంది. ముగ్గులు పిండివంటలు కొత్త బట్టలు, పతాంగుల, గంగి రెద్దులు, గొబ్బెమ్మలు సంక్రాంతి రామయ్య కూనిరా గాలతో కళకళలాడుతుంది. ఇక పిల్లలకు సెలవులు రావడంతో వారి ఆనందానికిహద్దేలేదు. ఆధునీక క్యాలెండర్ ప్రకారం ఏడాదిలో మొట్టమొదటి పండుగ సంక్రాంతి. ప్రతి ఏటా జనవరి15 న వచ్చే ఈ పండు గను దేశమంతటా వేడుకగా సంబరంగా సార్వజ నీనంగా జరుపుకోవడం దాదాపు 3వేల ఏళ్ళ నుంచి వస్తుంది. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన తన ఉత్తర దిశ ప్రయాణాన్ని కొనసాగించడం ఈ సంక్రాంతితోనే ప్రారంభం అవుతుంది.



8 లో..

## జోరందుకున్న ఐలోని జాతర

పోటెత్తిన భక్తజనం

పసుపు మయమైన ఆలయ ప్రాంగణం

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

ఘనంగా భోగి ఉత్సవాలు నేడు మకర సంక్రాంతితో వేలాదిగా తరలిరానున్న భక్తులు

ఐనవోలు,ప్రభాతవార్త : తెలంగాణలో జానపద జాత రగా పేరుగాంచిన ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి జాతర జోరందుకుంది.భోగి పర్వది నాన్ని పురస్కరించుకొని బుధ వారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరగగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వేలాదిగా భక్తులు తరలి రావడంతో ఆల య ప్రాంగణమంతా భక్తజనం తో కిక్కిరిసింది.ఐలోని మల్ల న్న దండాలో మమ్మేలు మా స్వామి సల్లంగా సూడు కోరిన కోరికలు తీరితే కోడం కడతాం గండాలు తీరితే గండ దీపం పె డతా... పంటలు పండితే పట్నాలు వేస్తాం.. పిల్ల జెల్లా సల్లంగుంటే శే వలు తీస్తాం అంటూ భక్తకోటి ప్రాణమిల్లు తున్నది.



2 లో..

## అంగరంగ వైభవంగా మేడారంలో గుడిమెలిగే పండుగ

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త

మహాజాతర ప్రారంభానికి సంప్రదాయ శుభారంగంగా భోగి పండగ నాడు మేడారంలో గుడి మెలిగే పండుగ కి శ్రీకారం చుట్టారు.ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో సమ్మక్క-సారలమ్మ మహాజాతర తొలి ఘట్టంగా గుడిమెలిగే (శుద్ధి) పండుగ బుధవారం భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. మహాజాతర ప్రారంభానికి సంకేతంగా నిర్వహించే ఈ పండుగకు



పూజారులు సంప్రదాయ పద్ధతుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.తెల్లవారుజామున పూజారులు

## సంక్రాంతి సంబురం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ రోజు నుంచి స్వర్గ ద్వారాలు తెరిచి ఉంటాయని పురాణాలలో పేర్కొన్నారు. సూర్యుడు ధనస్సు రాశి నుండి మకరరాశిలోకి ప్రవేశించే శుభసందర్భమే ఈ మకర సంక్రాంతి అంటారు. తమిళనాడులో ఈ పండుగను పొంగల్ అని పిలుస్తారు. పెద్దలను స్మరిస్తూ దానాధర్మాలు చేయడం, ఆరోగ్యసిద్ధికి సూర్యుడిని ఆరాధించడం సంక్రాంతి రోజు క్రమం తప్పకుండా చేసేనులు, నూతన వస్త్రాలు ధరించి పూజలు చేయడం పండుగ ఆరాధనలో పాల్గొనడం ప్రజలు విశేషంగా భావిస్తారు. కొత్త పంటలు చేతికొచ్చి రైతులు సంతోషంగా ఈ పండుగను చేసుకుంటారు. కాబట్టి సంక్రాంతి పూర్తి పల్లె పండుగని చెప్తారు. రథల ముగ్గును ఇంట్లోకి చూపిస్తూ మగువలు వేసే ముగ్గు సంక్రాంతికే హైలెట్గా నిలుస్తుంది. గొబ్బెమ్మల మధ్య బంతిపూలు, చిక్కుడు, వంకాయలు, టమాట, దోసకాయ తదితర కూరగాయలు పెట్టి అగరొత్తులతో పూజిస్తారు. గంగిరెద్దుల ఆటలు, హరిదాసు కీర్తనలు, జంగం దేవరల శుభాశీస్సులు పండుగకు నిండుదన్నాన్ని తీసుకొచ్చా యి. సంక్రాంతి రోజు పాలు పొంగించి దానితో మిఠాయి తయారు చేస్తారు. దాదాపు అందరి ఇండ లో అరిసెలు, సకినాలు, జంతికలు, సేమ్యా పాయసం మొదలైన వంటకాలు చేసి ఈ పండుగను అస్వాదిస్తారు. ఇది హిందువులకు అత్యంత పుణ్యప్రదమైన ఉత్తరాయణ పుణ్యకాలం వాతావరణ పరంగా చూస్తే చలికాలం నుంచి వేసవికాలానికి కాలం మార్పు చెందడం ఈ సంక్రాంతి నుంచి మొదలవుతుంది. ఉదయకాలం పెరుగుతూ రాత్రికాలం క్రమంగా తగ్గే కాలం ఇది. సంక్రాంతి ఆచార సంప్రదాయాలు శాస్త్రీయ విజ్ఞానం, పర్యావరణం వినోదం వేడుకలు సర్వప్రాణహితం. వగైరాలన్ని కలగలిసిన అపూర్వ అద్భుత పర్వదినం. కుటుంబాలు, స్నేహితులు సమాజంలో వర్గాల మధ్య ఆప్యాయతలు అనుబంధాలు పెంచడానికి ఈ పండుగ ఎంతగానో దోహదం చేస్తుంది. నగరంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నింటే విధంగా వీధులలో ముగ్గులు వేసి గొబ్బెమ్మలు, రేగిపండ్లు, నవధాన్యాలు, పూలు, పసుపు, కుంకుమను అలంకరిస్తారు. ఆనందోత్స వాలతో సంబరాల సంక్రాంతి జరుపుకుంటారు. జీవన రేఖలను తీర్చిదిద్ది అందమైన రంగులను అద్దే సంక్రాంతి పండుగ మానవాళి మొత్తానికి శుభకరంగా సంక్రమణలను పంచాలని ఆశిద్దాం. సంక్రాంతి మరుసటి రోజు కనుమ పండుగను నిర్వహిస్తారు.

### రేపు కనుమ పండుగ

సంక్రాంతి మూడు రోజులు పండగలో చివరి రోజు కనుమ, ఇది పూర్తిగా రైతుల పంటగ, ఎద్దులను శుభ్రంగా కడిగి, కొమ్ములను రకరకాల రంగులతో అలంకరించి నాగలి కట్టి పొలంకు తీసుకు కతారు. పశువుల మెడలో కొత్త గంటలు కడతారు. పశువులంటే మన సంపదలో భాగం. గోవులను కడిగి శుభ్రం చేయడమే కాదు వాటిని పూజించటం, పులగం తినిపించటం వంటివి చేస్తారు. నాగ లి కొడ్రులకు కూడా పూజలు చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో పొలాల్లో బలి చల్లే ఆచారం కూడా ఉంది. వంటుల బాగా వండాలనే ఆలోచనలో ఈ పనిచేస్తారు. దీన్నే పొలిచల్లడమంటారు. దానధర్మాలకు. పల్లె పెట్టింది పేరు. ఇంటి ముందుకు వచ్చిన వారికి లేదనకుండా ఎంతో కొంత దానం చేసి పంపే అనవాయితీ సల్లెల్లో ఇప్పటికీ ఉంది. ఈ సందర్భంగా ఎడ్లపోటీలు, కోడిపందాలు, పొట్టేళ్ళ పోటీలు జరుపుతారు

## అంగరంగ వైభవంగా మేడారంలో గుడిమెలిగే పండుగ

(మొదటి పేజీ తరువాయి..)

నిద్రలేచి మట్టితో అలుకుపోతలు చేసి, ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి తలంటు స్నానం అనంతరం గుడుల వద్దకు చేరుకున్నారు. సమ్మక్క గుడిలో కొక్కర కృష్ణయ్య,సిద్ధబోయిన మునిందర్ పూజారులు, కన్నెపల్లి సారలమ్మ గుడిలో కాక సారయ్య ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ముందుగా గుడులపై ఉన్న పాత గడ్డిని తొలగించి, అడవికి వెళ్లి తెచ్చిన గుట్టగడ్డితో గుడులను మళ్లీ కప్పారు. అనంతరం గుడుల పరిసర ప్రాంతాలను శుభ్రపరచి, పూజా సామాగ్రిని శుద్ధి చేశారు. గుడుల వద్ద రంగురంగుల ముగ్గులు వేసి సంప్రదాయ అలంకరణతో గద్దెలను అందంగా తీర్చిదిద్దారు. ఆపై సమ్మక్క, సారలమ్మ గుడుల్లో ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలతో ప్రత్యేక పూజలు, నిర్వహించారు. పూజల అనంతరం భక్తులు దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మేడారం పరిసర ప్రాంతమంతా భక్తి వాతావరణంతో నిండిపోయింది. ఈ నెల 21న మండెమెలిగే పండుగ కార్యక్రమం జరగనుండగా, అనంతరం నాలుగు రోజులపాటు సమ్మక్క సారలమ్మ మహాజాతర అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈసారి సుమారు మూడు కోట్ల మంది భక్తులు మేడారానికి తరలివచ్చి వనదేవతలను దర్శించుకునే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. మహాజాతర నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేపడుతున్నారు. తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.



## మధిర మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక దృష్టితో కృషి

### రూ.15 కోట్లతో మధిర పట్టణ అభివృద్ధి పనులు

### భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మధిర, జనవరి 14 ప్రభాతవార్త

మధిర పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో 15 కోట్ల తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించి భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ భోగి పండుగ నాడు మధిర పట్టణ అభివృద్ధి కోసం రూ.15 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, వీటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మధిర పట్టణ ప్రజలకు మౌలిక వసతుల కల్పన లక్ష యంగా ప్రజా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఓ ఏ. శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మధిర మునిసిపల్ కమీషనర్ అరిగెలసంపత్ కుమార్, పంచాయతీ రాజ్ ఇఇ మహేష్ బాబు, మధిర మండల తహసీల్దార్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షుడు మిర్యాల రమణ, యన్నం కోటేశ్వరరావు యన్నం రజిని, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం బెజవాడ రవిబాబు రంగా శ్రీనివాసరావు, స్థానిక నాయకుడు దోర్నాల రవి పలువురు ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల స్ఫూర్తితో బలమైన ఉద్యమాలు

### ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ

### మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, జనవరి 14 ప్రభాతవార్త:

సిపిఐ శత వసంతాల సాక్షి గా సమస్యలపై పోరాటం, వాటి పరిష్కారమే ధ్యేయంగా మరో వందేళ్లు కూడా ముందుకు సాగుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ కార్యదర్శులు, పట్టణ కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ల అత్యవసర సమావేశం స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశ స్వతంత్రానికంటే ముందే భారత గడ్డపై ఆవిర్భవించిన సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుందన్నారు. బ్రిటీష్ బానిస సంకెళ్ల నుండి దేశాన్ని విముక్తి చేసేందుకు సిపిఐ రాజీలేని పోరాటం చేసిందని, ఈ మహా సంగ్రామంలో ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు రక్త తర్పణం చేశారని చెప్పారు. భూమి కోసం భుక్తి కోసం నిరంకుశ నిజాంను గద్దెదింపేందుకు జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నరవేల మంది



ప్రాణ త్యాగాలు చేశారని, వేలాది గ్రామాలు విముక్తి పొందగా, పది వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐకు ఉందని, అదే విధంగా తెలంగాణ మలిదశ పోరాటంలో సిపిఐ పెద్దన్న పాత్ర పోషించిందన్నారు. నాటి నుండి నేటి వరకు అదే పోరాట పటిమతో సిపిఐ వందేళ్లుగా ముందుకు సాగుతోందని, రానున్న శత వసంతం కూడా ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఉత్తేజ పూరితంగా ముందడుగు వేద్దామన్నారు. దేశంలో అధికారాన్ని అనుభవిస్తున్న బిజేపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కషాయికరణ వైపు వేగంగా అడుగులేస్తోందని, హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగుతూ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటోందన్నారు. మోడి సర్కార్ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు కట్టబెడుతూ దేశ సంపదను కారు చౌకగా అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ దారుల చేతుల్లో పెడుతూ దేశాన్ని పేదరికం వైపుకు పరుగులు తీయిస్తోందన్నారు. సింగరేణిని ప్రైవేటీ కరణ చేసేందుకు చూస్తోందని, బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టి దశాబ్దాల చరిత్ర గల సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు చూస్తోందని మండిపడ్డారు. దేశంలోని సబ్బండ వర్గాల ప్రజానికాన్ని కట్టుబానిసలుగా మార్చేందుకు చూస్తున్న బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఇందు కోసం కమ్యూనిస్టులు ఐఖ్యత, వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐఖ్యత అనివార్యమని చెప్పారు. ఈనెల 18న ఉద్యమాల పురిటిగట్ట ఖమ్మం కేంద్రంగా సిపిఐ శత వంసత ఉత్సవాల ముగింపు సభ ఐదు లక్షల మందితో వైభవంగా జరగనుందని, 40 దేశాల నుండి కమ్యూనిస్టు ప్రతినిధులు తరలి వస్తున్నారని చెప్పారు. కమ్యూనిస్టులకు పస తగ్గిందంటూ నోళ్లు పారేసుకుంటున్న వారికి కనీవినీ ఎరుగని రీతిలో జరిగే ఈ శత వసంత సభ కనువిప్పు కానుం దని, ఈ సభను విజయ వంతం చేసేందుకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. త్వరలో కార్పోరేషన్ ఎన్నికలు జరగనున్నాయని, నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం కార్పోరేషన్కు జరిగే ఎన్నికల్లో సిపిఐ విజయం సాధించేందుకు ఆయా డివిజన్ల కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు ఇప్పటి నుండే కృషి చేయాలని, ప్రజలతో మమేకమై చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, గెలుపై లక్ష యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ ఎన్నికల్లో స్థానిక పరిస్థితులు, స్థితిగతుల దృష్ట్యా కలిసివచ్చే వారితో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. జిల్లా కార్యవర్గసభ్యులు కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గెద్దాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణా చారి, బండి నర్సింహా, గుమ్మడెల్లి దుర్గ, పల్లపోతు సాయి కుమార్ పాల్గొన్నారు.

## గుంటుమల్లేశ్వరస్వామి ఆలయంలో భోగి మహోత్సవం

ఖమ్మం కల్చరల్, జనవరి 14 ప్రభాతవార్త:



మకరసంక్రాంతి సందర్భంగా భోగి పర్వదినం నాడు బుధవారం నగరంలోని శ్రీభ్రమరాంబ సమేత గుంటుమల్లేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా భోగి మహోత్స వాన్ని జరిపారు. దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించి భోగి పండ్లు, బియ్యంతో స్వామి వారికి పూజలు చేశారు. అశేష భక్తులు . హరతులతో స్వామి వారికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. అర్చకులు దాములూరి వీరభద్ర శర దాములూరి కృష్ణశర్మలు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఓ చుండూరి రామ కోటేశ్వరావు భక్తబృందం పాల్గొన్నారు..

## నైనాల స్వాగతతోరణం ప్రారంభం :
## ఎమ్మెల్యే డా.మురళీనాయక్

నెల్లికుదురు,జనవరి 14, ప్రభాతవార్త

మండలంలోని నైనాల స్టేజినుండి నైనాల గ్రామంలోకి వెళ్ళడానికి స్టేజివద్ద నైనాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,ప్రస్తుత తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్ జాగిరి యాకసాయిలు,వెంకటలక్ష్మి దంపతులు దాదాపు రూ.10లక్షలతో



ఏర్పాటు చేసిన స్వాగత తోరణం (ఆర్చ్)ను స్థానిక నైనాల సర్పంచ్ యాసం సంధ్యరమేష్‌తోపాటు స్థానిక నాయకులతో కలిసి మహబూబాద్ ఎమ్మెల్యే డా.మురళినాయక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్‌రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,నాయకులు యాకసాయిలు,శ్రీపాల్‌రెడ్డి,నైనాల గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు యాసం యాకన్నలతోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు గుగులోతు అశోక్,బాలకృష్ణ నాయకులు ఇట్టి దేవేందర్‌రెడ్డి,ఆకుతోట సతీష్,మద్ది రాజేష్,వెన్నం క్రాంతి కుమార్,సలుగు హన్మంతు,గుగులోతు మదు,కత్తుల యాకన్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రంగురంగుల రంగవల్లికలతో
## సంక్రాంతి శోభ

నెల్లికుదురు,జనవరి 14, ప్రభాతవార్త

మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో భోగి,సంక్రాంతి



పర్వదినాన్ని పురస్కరించుకుని ఇండ్ల ముందు చిన్న,పెద్ద తేడా లేకుండా వేసిన రంగురంగుల రంగవల్లికలతో వేసిన ముగ్గులతో సంక్రాంతి శోభ నెలకొంది.కాగ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి వద్ద మున్నూరుకాపు యువత ఆధ్వర్యంలో మహిళలు,యువకులు,చిన్న పిల్లలకు వేర్వేరుగా ఏర్పాటు చేసిన వివిధ రకాల పోటీ ముగ్గులు,తాడు గుంజుడు,కప్పగంతులు,స్కిప్పింగ్,పిల్లల బెలూన్ ఆటలు ఇంటి పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో
## ముగ్గుల పోటీలు

ఇనుగుర్తి, జనవరి 14, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండల కేంద్రంలో సంక్రాంతి సందర్భంగా ఇనుగుర్తి గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథులుగా ఎస్సై గంగారపు కరుణాకర్, సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ ముఖ్య అతిథులుగా



పాల్గొన్నారు. గెలుపొందిన మహిళలకు చీరలను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. తరచూ ముగ్గులు వేసే మహిళల్లో సృజనాత్మక శక్తి పెరుగుతుందన్నారు. నేటితరం మహిళలకు చదువు, క్రీడా, రంగంలో అందించాలని గ్రామం యొక్క కీర్తిని పెంచాలని అన్నారు. చదువుల్లో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు తమ వంతు సహాయం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. ముగ్గుల పోటీలలో గుజ్జునూరి యమున(ప్రథమ), గుజ్జు నూరి యువహిత ( ద్వితీయ), దేవులపల్లి పూజిత (తృతీయ) బహుమతులు గెలుచుకున్నారు. మిగిలిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ గుజ్జునూరి బాబురావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మహంకాళి సలీం, గుజ్జునూరి బాబురావు, తమ్మడపల్లి యాదగిరి, గుజ్జునూరి శ్రీకాంత్, దేవులపల్లి యాకయ్య, గుజ్జునూరి లక్ష్మయ్య, బూర ఐలయ్య, బూర ఇస్తారి, దేవులపల్లి వెంకటేశ్వర్లు, తమ్మడపల్లి అరవింద్ మరియు స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ప్రజా సమస్యలను వెలికి తీయాలి
## ఎస్సై చిర్ర రమేష్ బాబు

నెల్లికుదురు,జనవరి 14,ప్రభాత వార్త

మీడియా ప్రజా సమస్యలను వెలికి తీయాలని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మానుకోట టైమ్స్ న్యూస్ ఛానల్ డిజిటల్ మీడియా నూతన సంవత్సర క్యాలెండర్ ను న్యూస్ ఛానల్ అధినేత బొడ్డు అశోక్, ప్రముఖ వ్యాపారవేత్త వేముల బాబ్జి తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మీడియా పనిచేయాలని అభిలాక్షి ంచారు.మానుకోట టైమ్స్ న్యూస్ ఛానల్ చేస్తున్న ప్రయత్నాన్ని ఎస్ఐ అభినందించారు.ఈకార్యక్రమంలో తొర్రూర్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్,నెల్లికుదురు మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొల్లపల్లి విజయ్ బాబు గౌడ్,సీనియర్ జర్నలిస్టులు మద్ది వెంకటేశ్వర్లు,సింగారపు నాగేంద్ర ప్రసాద్,జిల్లా కెమెరా పర్సన్ చదల యకాంతం, జర్నలిస్ట్ గొల్లపల్లి సురేష్,స్థానికులు ఆకుతోట సతీష్,కుర్యావుల కృష్ణయ్య, వరిపల్లి రాజశేఖర్,ఇమ్రాన్ ఖాన్,పుల్లయ్య,గార అనిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఇనుగుర్తి జీపీకి "వైకుంఠరథం" వితరణ
## ప్రజల సౌకర్యార్థం అందించిన వద్దిరాజు కిషన్, బ్రదర్స్

ఇనుగుర్తి, జనవరి 14, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండల కేంద్రం లోని ఇనుగుర్తి మేజర్ గ్రామ పంచాయతీ కి గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్, ఎంపీ రవిచంద్ర బ్రదర్స్ వారి దివంగత తల్లితండ్రులైన వద్దిరాజు నారాయణ, వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం "వైకుంఠ రథం" వితరణ చేశారు. ఈ సందర్భంగా.. బుధవారం నాడు స్థానిక ఎస్ఐ కరుణాకర్ రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఇనుగుర్తి సర్పంచ్ తమ్మడపెల్లి కుమార్ మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గానికి అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లవేళలా ముందుంటామని, వైకుంఠ రథం, అంబులెన్సు, ఆసుపత్రి సిబ్బంది కోసం ఉపయోగపడేలా స్వంత ఖర్చులతో రేకుల షెడ్ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ మాట్లాడుతూ.. ఇనుగుర్తి కి స్మశాన వాటికలు చాలా దూరం తో ఉండటం వలన స్వర్గీయులైన వారి కోసం వైకుంఠ రథం ను ఉపయోగించుకోవాలని ప్రజలను కోరుతూ, గ్రామ పంచాయతీ కి వైకుంఠ రథాన్ని అందజేసినందుకు గాను గ్రామ పాలకమండలి తరుపున సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, కేసముద్రం ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, వార్డు సభ్యులు దేవులపల్లి వెంకన్న, బూర ఇస్తారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బేతమళ్ళ చంద్రయ్య, వరుపాటి రవీందర్ రెడ్డి, పప్పుల వెంకన్న, యువజన నాయకులు కొమ్మినేని సందీప్, బండి సత్యం, ఎం డి జలీల్, గట్టిగొర్ల వెంకన్న, గట్టిగొర్ల సందీప్, సుంకరి శివ, కందునూరి శ్రీను, సత్తూరి రమేష్, నాగెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## యువత క్రీడల్లో రాణించాలి

రఘునాథపల్లి, జనవరి 14 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలపరిధిలోని వెల్డి గ్రామంలో వెల్డి కబడ్డీ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో తరిగొప్పుల మండలస్థాయి కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రఘునాథపల్లి ఎస్ఐ నరేష్ కబడ్డీ కూతకు వెల్డి



అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు యువతకు క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాయని, గ్రామీణ యువత ఇలాంటి టోర్నమెంట్‌ల ద్వారా చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలని, క్రీడలే యువత భవిష్యత్తుకు పునాది" అని అన్నారు. వెల్డిగ్రామం క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం గర్వకారణం అని అన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. మొదటి బహుమతి రఘునాథపల్లి గ్రామం, రెండవ బహుమతి మండల గూడెం, మూడవ బహుమతి కోమల్ల గ్రామం, నాలుగవ బహుమతి వెల్డి గెలుపొందగా ఆయా జట్లకు ట్రోఫీతోపాటు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ ఎడ్ల బాలరాజు, వార్డు సభ్యులు, యూత్ సభ్యులు, గ్రామ యువకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులది అక్రమ అరెస్ట్
## - ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డా.తిరునహరి శేషు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 14 ప్రభాతవార్త :



"ప్రభుత్వం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా విచారణ చేపట్టకుండానే ఒక మీడియా సంస్థకి చెందిన జర్నలిస్టులను అరెస్టు చేయటాన్ని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ఖండించారు. ఏదైనా ఒక వార్తపై కథనంపై ప్రభుత్వానికి అభ్యంతరాలు ఉంటే ముందుగా ఆ వార్తను ప్రసారం చేసిన మీడియా సంస్థకి నోటీసులు ఇచ్చి విచారణ చేసిన తర్వాత చర్యలకు ఉపక్రమించాలి కానీ నేరుగా జర్నలిస్టులను ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. వార్తలో ఉన్న వాస్తవికత సమాచారం ఎక్కడ నుండి వచ్చింది అనే విషయాలు విచారణలోనే బయటపడతాయి కాబట్టి నేరుగా జర్నలిస్టులను అరెస్టు చేయటం అక్రమం అని అభిప్రాయపడినారు. ఇటీవల కాలంలో ప్రభుత్వాలు తమకి నచ్చని వార్తలు పత్రికలలో మీడియాలో వచ్చినప్పుడు విచారణ లేకుండా జర్నలిస్టులను అరెస్టు చేయటం రివాజుగా మారిందని విమర్శించారు. తక్షణమే జర్నలిస్టులను విడుదల చేయడమే కాదు వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.వీ

## ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

బచ్చన్నపేట, జనవరి 14 ప్రభాతవార్త :

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో ఆలింపూర్ గ్రామంలో నేషనల్ హైవే 365బి పై చోటు చేసుకుంది. జనగామ జిల్లా బచ్చన్నపేట మండల ఆలింపూర్ గ్రామానికి చెందిన పాకాల పద్మ, (55) మహిళ రోడ్డు దాటుతున్న క్రమంలో సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చిట్యాల గ్రామానికితమ్మునూరి విష్ణు ద్విచక్ర వాహనం వచ్చి ఢీకొనడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త నరసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ హమీద్ కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు పాకాల పద్మకు వివాహం అయిన ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

# కాటారం వార్త

## వైభవంగా శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం

మహాదేవపూర్, జనవరి 14, ప్రభాతవార్త



కాళేశ్వరం శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ, అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ గోదా దేవి రంగ నాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం కాళేశ్వరం గ్రామ మహిళలు, భక్తులకు ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతిగా గుండోజు మోనిక, ద్వితీయ బహుమతిగా దూది వర్షిత, తృతీయ బహుమతిగా సౌందర్య, పోటీలో పాల్గొన్న మహిళలందరికి బహుమతుల అందించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య సలహాదారు గోవిందహరి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, గ్రామస్తులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్వాయిపేటలో నేడు సంక్రాంతి ముగ్గుల పోటీలు

పలిమెల, జనవరి 14, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమల మండలంలోని సర్వాయిపేట గ్రామ పంచాయితీ పరిధిలోని మహిళలకు, విద్యార్థినీలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను ప్రత్యేకంగా జరుపుకునే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ లంగారి రాజు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించినన్నట్లు గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గం తెలిపింది. నేడు ఉదయం 7:30 గంటలకు గ్రామంలోని పాఠశాల ప్రాంగణంలో నిర్వహించబడతాయని, గ్రామంలోని మహిళలు, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించే ఈ ముగ్గుల పోటీలు గ్రామంలో సాంస్కృతిక వైభవన్ని పెంపొందించడమే కాకుండా, మహిళల్లో సృజనాత్మకతను ప్రోత్సహించనున్నాయని తెలిపారు.

## వెంకట్రాంపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

బయ్యారం, ప్రభాత వార్త, జనవరి 14.

వెంకట్రాంపురం గ్రామపంచాయతీ సర్పంచ్ దారావత్ శివాజీ, ఉప సర్పంచ్ చామాకూరి సునీల్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, యువత పెద్ద సంఖ్యలో ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొని, రంగుల ముగ్గుల ద్వారా సంక్రాంతి పండుగ ఆనందాన్ని, గ్రామీణ జీవన వైభవాన్ని అద్భుతంగా ప్రతిబింబించారు. పోటీలో న్యాయనిర్ణేతలు నిర్ణీత ప్రమాణాల ప్రకారం పరిశీలించి విజేతలను ఎంపిక చేయగా, విజేతలకు గ్రామపంచాయతీ తరఫున బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రథమ బహుమతి మునగాల కుమారి, ద్వితీయ బహుమతి గుగులోత్ నైనిష, తృతీయ బహుమతి అజ్మీర సమీరా అందుకున్నారు. వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు విజేతలను అభినందించారు.



# రైతన్నల కష్టాలకు గౌరవం తెలిపే పండుగ భోగి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో భోగి మంటల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు. బుధవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కుటుంబ సభ్యులతో కలిసి భోగి పండుగను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భోగి పండుగను పురస్కరించుకుని భోగి మంటలు వెలిగించి, పాత ఆలోచనలు, అరిష్టాలను దూరం చేసి, కొత్త ఆశయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భోగి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, కుటుంబ సభ్యులతో కలిసి ఈ పండుగను జరుపుకోవడం ద్వారా ఐక్యత, ఆనందం మరింత పెరుగుతాయని తెలిపారు. రైతన్నల కష్టానికి గౌరవం తెలిపే పండుగగా భోగిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సతీమణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా గోదా రంగనాధుల తిరుకళ్యాణం

గార్ల జనవరి14 ప్రభాతవార్త:

గార్ల మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ భూ, నీలా సమేత గోదా రంగనాధుల తిరుకల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ధనుర్మాస వ్రత మహోత్సవాల ముగింపు, భోగి పర్వదినంనుపురస్కరించుకొని ప్రతి ఏటా ఆలయంలో స్వామివారికి అమ్మవార్లకు తిరుకల్యాణం జరిపించడం ఆనవాయితీ, అందులో భాగంగా బుధవారం ఆలయంలో అర్చకులు రామాయణం అచ్చుతాచార్యులు అమ్మవార్లకు స్వామివార్లకు సన్నాయి మేళ తాళాలు, వేదమంత్రోత్సరణాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ బానోతు పార్వతి హథీరాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ పద్మావతి దంపతులు, పరుచూరి కుటుంబరావు కనకమ్మ, పుల్లఖండం వేణుగోపాల్ కవిత, సతీష్ కుమార్ ఉమా, పబ్బిశెట్టి రంగారావు తరంగిణి, లతో కలిసి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, పండ్లు, పూలు, పసుపుకుంకుమలు



సమర్పించగా అలంకరించి భక్తుల గోవిందా.. హరి గోవిందా నామస్మరణాల నడుమ వివిధ రకాల పూలు గజమాలతో అత్యంత వైభవంగా అలంకరించి అత్యంత వైభవంగా ఏర్పాటుచేసిన కళ్యాణ మండపంలోకి వేంచేపు చేశారు. తిరు కళ్యాణ గట్టంలో వారు పీటల మీద కూర్చోగా అర్చకుల వేదమంత్రోత్సణాలు, సన్నాయి మేళా తాళాల నడుమ స్వామి, అమ్మవార్లకు విక్షేసక పూజ, కంకణ ధారణ, కన్యాదానం చేసి జిలకర బెల్లం సమర్పించి కళ్యాణ తంతు కనులారా కమనీయంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో వైభవంగా కళ్యాణం ధనుర్మాస వ్రత మహోత్సవంలో భాగంగా జిల్లాలోనే చరిత్ర ప్రసిద్ధి గాంచిన దేశంలోనే అరుదుగా కనిపించే శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో భోగి పర్వదినాన గోదారంగనాథుల తిరు కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో అర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చార్యులు వేదమంత్రోత్సరణాలతో స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించి కాందూరి శేషాచార్యులు వాణి, కాందూరి ప్రణీంద్ర కుమార్ శ్రావణి, హరిప్రసాద్ పద్మ, బనుకు ఓబుల్ రాజు అన్నపూర్ణ బనుకు శ్రీనివాస్ యాదవ్ ప్రమీల, కొదుమూరి సీతారాములు శోభారాణి, దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ పీటల మీద కూర్చున్నారు. స్వామి, అమ్మ వాళ్లకు సన్నాయి మేళ తాళాలు వేదమంత్రోత్స రణాలతో గోదారంగనాథుల తిరు కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు డాక్టర్ బూడిద నిరంజన్ గౌడ్ సమర్పించిన పులిహోర ప్రసాదాన్ని అందించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్య క్రమంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్**

బయ్యారం, ప్రభాత వార్త, జనవరి 14.



మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ మకర సంక్రాంతి పర్వదిన సందర్భంగా ప్రతి కుటుంబ సుఖసంతోషాలతోని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు.. రైతులు కష్టించి శ్రమించిన ధాన్యం ఇంటికి చేరడంతో సంక్రాంతి పండుగ మొదలవుతుందని, భోగభాగ్యాలు తెచ్చే భోగితో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని, సకల సుఖాలు ప్రసాదించే సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కోరారు.

## చిట్యాలలో ఘనంగా భోగి పండుగ

చిట్యాల, జనవరి 14 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో సర్పంచ్ తౌటం లక్ష్మీ అంతయ్య ఆధ్వర్యంలో భోగి పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భోగి మంటలను ఏర్పాటుచేసి, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. యువతి యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై చిందులేశారు. కార్యక్రమంలో హనుమాన్ భజన మండలి వ్యవస్థాపకులు వేణు సింగ్, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు, స్థానిక యువతి యువకులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాదారుల అరెస్ట్

**సీఐ గట్ల మహేందర్ రెడ్డి**

మహబూబాబాద్ టౌన్, జనవరి14, ప్రభాత వార్త:

గంజాయి రవాణా చేస్తున్న పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మహబూబాబాద్ ఆర్ టి సి బస్టాండ్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని అదుపులో తీసుకుని వారి వద్ద ఉన్న బ్యాగులు తనిఖీ చేయగా నిషేధిత గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. నిందితులు పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ గ్రామానికి చెందిన కటుకూరి వేణు, పోలవేని అనిల్ ఇద్దరు నిందితుల వద్ద నుంచి సుమారు 5 లక్షల విలువగల 8 కిలోల ఎండు గంజాయి ప్యాకెట్లు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపినారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాల అక్రమ వ్యాపారంలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధల నడుమ ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు

నెక్కొండ, జనవరి 14, ప్రభాతవార్త

పరమపవిత్రమైన ధనుర్మాస ఉత్సవాన్ని పురస్కరించుకొని నెక్కొండ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నెల రోజుల పాటు ఘనంగా నిర్వహించిన ధనుర్మాస ఉత్సవాలు భక్తుల నిత్య ఆరాధనలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో బుధవారం భక్తిశ్రద్ధల మధ్య ముగిశాయి. సంక్రాంతి పర్వదిన వేళ బంధువుల రాకతో ఇంటి పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ నెల రోజులుగా గోదాదేవి, అమ్మవారిని, రంగనాథులను కొలిచిన మహిళా భక్తులు ముగింపు వేడుకల్లోనూ పాల్గొని గోదాదేవి ,రంగనాదులకు వీడ్కోలు పలికారు.



చివరి 30వ పాశురాన్ని అనుసంధానించి ఆడి పాడారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో గోత్ర నామార్చనలు చేసి భక్తులకు హారతి ,తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. హరి నామ స్మరణతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నది. నెక్కొండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో తొలిసారిగా ధనుర్మాస ఉత్సవాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ధనుర్మాసంలో ప్రతి రోజు ఉదయం తిరుప్పావై పఠనం, ప్రత్యేక కుంకుమ పూజలు, అలంకార సేవలు నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాన్ని అనుసరించిన భక్తులకు లక్ష్మీనారాయణ సంపూర్ణ అనుగ్రహం సిద్ధించాలని అర్చకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర సేవా సమితి బాధ్యులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి ,డింగరి శేష పవన్ కుమార్,గందె రాజు,డాక్టర్ సంగా వెంకటేశ్వర్లు,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడి జ్ఞాపకార్థం క్రికెట్ పోటీలు

చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త



మండలంలోని బోడ మాణిక్యంతండా గ్రామంలో గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ దంపతులు తమ కుమారుడి జ్ఞాపకార్థం బుధవారం క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. సర్పంచ్ కుమారుడు జీవన్ నాయక్ జ్వరం వచ్చి అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు కుమారుడి జ్ఞాపకర్థంగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయగాముఖ్య అతిథులు గా ఎల్లాయిగూడెం గ్రామ సర్పంచ్ జినుకల కనుకమల్లు చెరువుకొమ్ము తండా సర్పంచ్ భూక్యా మైబు సింగ్ 16 చింతల్ తండా సర్పంచ్ విక్రమ్ నాయక్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బోడ మాణిక్యం తండా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా నర్సు నాయక్, ఉప సర్పంచ్ సునీత వీరన్ననాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్‌కుమార్, లక్ష్మణ్, రాజు, పవన్, దేవేందర్, సంపత్, బాలకృష్ణ, విష్ణువర్ధన్, అఖిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బోగి పర్వదిన వేడుకలు

చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త



భోగి పర్వదిన వేడుకలు మండలంలో బుదవారం వైభవంగా జరిగాయి. తెల్లవారుజామునుండే ఆయా గ్రామాల్లో బోగి మంటలు వేయసాగారు. అలాగే వాకిళ్లలో వేసిన తీరొక్క ముగ్గులు ఎంతో ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ బద్దంగా మహిళలు, యువకులు బోగి అంటూ వేడుకలు ముగ్గులు వేసి బొబ్బెమ్మలను ఉంచి నవదాన్యాలు పోసి పూజించారు. అలాగే చెన్నారావుపేట మండల కేంద్రంలో ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బోగి మంటలు వేశారు. చెడును వీడి మంచిని స్వాగతించారు. అలాగే ఆయురారోగ్యం అష్ట ఐశ్వార్యాలు కలిగి ఉంటారనే భవంతో చిన్నారి దొంతి ఆరాధ్యకు బోగిపండ్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఉపసర్పంచ్ కుండె పోశాలు, కుసుమ రవీందర్, వల్ల సదయ్య, గట్ల కృష్ణయ్య, వనపర్తి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బోరు మోటర్ ఏర్పాటు అభినందించిన గ్రామస్తులు

నల్లబెల్లి, జనవరి 14, ప్రభాతవార్త

తమ గ్రామంలో నల్లాల నీటి సమస్య లేకుండా శాశ్వతంగా పరిష్కరించాలని పేర్కొంటూ మండలంలోని ముచింపుల తండా గ్రామ మచ్చిక రవి కొత్త బోరు మోటర్ నల్లాల బావిలో బిగించి గ్రామానికి వెళ్లే నల్లా నీటిని బుధవారం ప్రారంభించారు. నల్లాల సమస్యలు తీర్చేందుకు నూతన సర్పంచ్ బాధ్యత తీసుకొని కొత్త బోరు మోటర్ బిగించి నల్లా నీటిని ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ వెంట ఉపసర్పంచ్ జి.శోభన్ బాబు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లోకి బారీగా చేరికలు

చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త



మండలంలోని బాపునగర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో బాదావత్ మేగ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బాదావత్ రాజేందర్, వార్డు సభ్యులు రాజా, భాస్కర్, భూక్య శారద, మాజీ వార్డు సభ్యులు బోడ నరేష్, కొర్ర బాలు, కొర్ర రవి, డప్పు వాగ్య, ఆంగోతు రాజు, బానోతు మోహన్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడారు. గ్రామం, మండలం అనే తేడా లేకుండా ప్రజలు కార్యకర్తలంతా బిఆర్ఎస్ వైపే చూస్తున్నారన్నారు. ఈ క్రమంలో గ్రామస్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, లాల్‌సింగ్‌తో పాటు పాల్గొన్నారు.

## వైభవంగా గోదాకళ్యాణ వేడుకలు

చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త



మండలంలోని లింగగిరి గ్రామంలో బుదవారం గోదాదేవిశ్రీరంగానథుని కళ్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి జాతర మూడు రోజుల పాటు జరుగనుంది. ఇందులో భాగంగానే బోగి పర్వదినాన స్వామివారి గోదా కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ సప్పిడి హైమ నరేష్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ పూజారులు రమణాచార్యులు, పవన్‌చార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమారస్వామి, వార్డు సభ్యులు కాయితోజు హైమ శ్రీనివాస్, పులి కవిత రమేష్, మాదారపు బాబు, పరకాల అఖిల్, ఈసంపెల్లి బిక్షపతి, కడగండ్ల ఎల్లమ్మ, తాడెం ప్రభాకర్, పరకాల రాజన్న, మాదారపు శ్రీనివాస్, రాసం వేణు, వన్నాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

దుగ్గొండి, జనవరి 14, ప్రభాతవార్త



సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని స్థానిక సర్పంచ్ సుకినె నాగరాజు అన్నారు. మండలంలోని శివాజీనగర్ గ్రామంలో బుదవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుస్సారి రామారావు, వార్డు సబ్యులు కాలే వాని, బూర్గుల రాజేశ్వర్‌రావు, బోరగాని రజిత, బోల్లస్వామి, సుకినె శ్రీనివాస్, దొనికె నగేష్, గుండెకారి రామారావు, తిరుమలరావు, గణేష్, సుకినె రాజు, శ్రీను, బుస్సారి హరీష్, కర్ణాకర్, రాజు, సిద్దు, లవన్, రంజిత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వార్త పత్రిక వాస్తవాల ప్రతిరూపం

### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త



సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికి తీస్తూ వార్త పత్రిక వాస్తవాలకు ప్రతిరూపంగా నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాయలంలో 2026 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు దినపత్రికలలో వార్త ఎన్నో వాస్తవాలను వెలుగులోకి తెచ్చిందని 29 సంవత్సరాలుగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ తన ప్రత్యేకతను చాటుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మాజీ మార్కెట్ చైర్మన్, ఎర్ర యాకుబ్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నాయకులు బండి రమేష్, కొర్ర రాజన్నతో పాటు కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటి పట్టణ అధ్యక్షురాలు దోని కీర్తన, ఆడెపు రమాదేవి, శ్రీలత, పద్మాబాయి, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచితంగా మందుల పంపిణి

నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుదవారం పట్టణంలో నిర్వహించిన పశువుల అందాల పోటీల సందర్భంగా అన్ని రకాల పశువులకు పలు కంపెనీలకు చెందిన ప్రతినిదులు ఉచితంగా మందులు పంపిణి చేశారు. పశువులకు కావాల్సిన కాలిష్యంతో పాటు ఇతర రోగ నిరోధక మందులను పంపిణి చేశారు. స్థానిక అశోక మెడికల్ షాపు యజమని ప్రభాకర్‌తో పాటు హిమాలయ వెల్‌నెస్ కంపెని ప్రతినిధులు నాగరాజురెడ్డి, శ్రావణ్, వెటోక్యూనల్ కంపెని ప్రతినిధి పీ.అమర్‌నాథ్, ఐహెచ్‌సి కంపెని మేనేజర్ పీ.శ్రీనివాస్, కెప్లార్ కంపెనీ ప్రతినిధి ప్రదీప్‌రెడ్డి, బ్రిలియంట్ కంపెని ప్రతినిధులు శ్రీనివాస్, రణదీర్, బెడ్స్ ఫార్మకంపెనీ ప్రతినిధి శ్రీకాంత్, రాజారాంతో పాటు పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్ష్‌ప్రెస్ హాల్టింగ్ ఇవ్వాలి

నెక్కొండ, జనవరి 14, ప్రభాతవార్త

నర్సంపేట కీ విచ్చేసిన మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌ని నెక్కొండ లో శాతవాహన ఎక్స్‌ప్రెస్స్ అప్ డౌన్ హాల్టింగ్ ఇప్పివ్వాలని కోరిన నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులు దీనికి ఎంపీ అతి త్వరలో ఇప్పిస్తాన ని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండలఅధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్, కొనిజెటి బిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 18న మేడారానికి సీఎం, మంత్రుల రాక

భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు.

19న గద్దెలు,ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభ

సన్నాహాల్లో జిల్లా యంత్రాంగం.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త** ఈనెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు మేడారానికి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై బుధవారం మేడారం హరిత హోటల్‌లో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్‌లతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి మేడారానికి చేరుకున్న అనంతరం అక్కడే బస చేస్తారని తెలిపారు. 19వ తేదీన శ్రీ సమ్మక్క-సారలమ్మ గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 18న రాష్ట్ర స్థాయి యంత్రాంగం మొత్తం మేడారంలోనే ఉండనున్నందున కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులను కోరారు. ఆదివారం కావడం, పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ముగియడంతో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, వారి బృందాలకు, జిల్లా ప్రజలకు భోగి-సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా జిల్లా కలెక్టర్ దివాకర



టి.ఎస్. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ప్రోటోకాల్, బందోబస్తు, వసతి, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హెలిప్యాడ్ నిర్వహణ పనులను ఆర్‌అండ్‌బీ శాఖకు అప్పగించారు. మేడారం జాతరతో పాటు గద్దెల ప్రాంగణ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీపీఓను ఆదేశించారు. ముఖ్యమంత్రి, వీఐపీ ప్రోటోకాల్ బాధ్యతలను ఆర్డీఓ వెంకటేష్‌కు అప్పగించారు. ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా ధింసా, కోయ, గుస్సాడి, కొమ్ము కోయ తదితర సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి భద్రత, రూట్ మ్యాప్, పార్కింగ్, గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్ పర్యవేక్షించనున్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 18న సీఎం మేడారం పర్యటనకు ముందస్తు క్షేత్రస్థాయి పరిశీలన

సీఎం కార్యక్రమానికి ప్రత్యేక అధికారుల నియామకం.

పనుల్లో లోపాలు లేకుండా క్షుణ్ణ పర్యవేక్షణ.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త.** ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్‌తో కలిసి మేడారంలో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు.సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ఎక్కడా లోపాలు లేకుండా ఉండేలా ముందస్తు చర్యలుగా ఈ పరిశీలన చేపట్టారు. దాదాపు మూడు గంటల పాటు జిల్లా అధికారుల బృందంతో కలిసి మేడారం పరిసరాల్లో కొనసాగుతున్న పనులను కలెక్టర్ సూక్ష్మంగా పరిశీలించారు. పనుల నిర్వహణలో ఎదురవుతున్న



సమస్యలను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని అక్కడికక్కడే పరిశీలించి తగిన ఆదేశాలు జారీ చేశారు. అన్ని పనులు సమన్వయంతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వీఐపీలు బస చేసే టెంట్ సిటీని కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన వసతులు, తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిం చారు. వీఐపీలకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ఏర్పాట్లు ప్రమాణా లకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రోటోకాల్, భద్రత, వసతి, రవాణా, పారిశుద్ధం వంటి అంశాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గట్టమ్మ తల్లికి గుడి మేలుగు పండగ

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

ఆదివాసీ నాయకపోడు సంప్రదాయాల ప్రకారం గట్టమ్మ తల్లికి గుడి మేలుగు (శుద్ధి పండగ) బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ నాయకపోడు ములుగు గట్టమ్మ తల్లి పూజారుల సంఘం అధ్యక్షుడు కొత్త సదయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఉదయాన్నే పూజారులు, వారి కుటుంబ సభ్యులు ఇంటిల్లిపాది శుభ్రం చేసుకుని గట్టమ్మ తల్లి దేవాలయానికి చేరుకున్నారు. మొదటి మొక్కల తల్లి పూర్వపు ఘట్టం వద్ద సంప్రదాయ ఆచారాల ప్రకారం పూజలు నిర్వహించారు. అనంతరం అడవిలో నుంచి పాలపురుగును తీసుకువచ్చి పందిరి వేసి, రంగులు వేసి, పసుపు-కుంకుమలతో బొట్లు బోనాలతో పూర్వపు గట్టమ్మ తల్లిని ఐదు కుండల నీటితో అలంకరించారు. అమ్మవారికి కావలసిన నైవేద్యాలు సమర్పించారు.పూర్వపు ఘట్టమ్మ అలంకరణ అనంతరం ప్రస్తుతం ఉన్న గట్టమ్మ తల్లికి, సమ్మక్క-సారలమ్మ గద్దెల చుట్టూ గుడి ఆవరణను శుభ్రం చేసి ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు, వారి కుటుంబ సభ్యులు మొక్కులు చెల్లించారు. నేటి నుంచి ప్రారంభమైన ఈ శుద్ధి పండగ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరతో ముగుస్తుందని పూజారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త సురేందర్, కొత్త లక్ష్మయ్య, అరిగెల సమ్మయ్య, ఆకుల మొగిలి, మోట్లపల్లి సరోజన, ఈర్పిరెడ్డి సారక్క, చిర్రా స్వరూప, ఆకుల రఘు, కొత్త రవి, కొత్త నీలయ్య, కొత్త సమ్మయ్య, అరిగెల సంజీవ, అచ్చ రాజు, అచ్చ లక్ష్మణ్, మండపు అర్జయ్య, మండప సురేష్, కొత్త రాజ్‌కుమార్, కొత్త రమేష్, చిర్రా చిరంజీవి, అరిగెల సారయ్య, చిర్రా రాజ్‌కుమార్, మోట్లపల్లి స్రవంతి తదితర ఆదివాసీ నాయకపోడు పూజారులు పాల్గొన్నారు.





## ములుగు వార్త

# మేడారంలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం జాతర నిర్వహణ నేపథ్యంలో మేడారం ప్రాంతంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మేడారం పరిసర ప్రాంతాల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, రహదారులు, యాత్రికుల బస ప్రాంతాల్లో నిరంతర శుభ్రత చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్ల నిర్వహణ, వ్యర్థాల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.పారిశుద్ధ్య కార్మికులు షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తూ రోజంతా పరిశుభ్రత పనులు కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజలు కూడా చెత్తను నిర్ణీత ప్రదేశాల్లోనే వేయాలని, పరిశుభ్రతను కాపాడడంలో సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.జాతర ముగిసే వరకు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు

# మేడారం జాతర భూములిచ్చిన రైతులకు ఇళ్ల పట్టాలు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం జాతర ఏర్పాట్ల కోసం భూములు ఇచ్చిన రైతులకు బుధవారం మంత్రి సీతక్క మేడారం ఐటీడీఏ అతిథి గృహంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. మేడారం శాశ్వత అభివృద్ధికి సహకరించిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. భూములు ఇచ్చిన ప్రతి రైతుకు న్యాయమైన పరిహారం, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని ఇంచర్ల ప్రాంతంలో, జాతీయ రహదారి వద్ద ఇళ్ల పట్టాలు కేటాయించినట్లు చెప్పారు. జాతర సమయంలో షాపుల కేటాయింపుతో ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.భూసేకరణను పారదర్శకంగా పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్డీఓ వెంకటేష్‌లను మంత్రి అభినందించారు.

# అదుపుతప్పి బైక్ బోల్తా

ఇద్దరికీ తీవ్ర గాయాలు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** బైక్ అదుపుతప్పడంతో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం జరిగింది. స్థానికులు వివరాల ప్రకారం పాలంపేట గ్రామంలోని గ్రామప్ప చెరువు కట్టమీద మూలమలుపు వద్ద బైకు అదుపుతప్పి కింద పడి పోవడంతో గుంటూరుపల్లికి చెందిన హర్షవర్ధన్ అనే యువకునికి కాలు విరిగింది. అలాగే పాలంపేట గ్రామానికి చెందిన పోచబోయిన సింహం అనే యువకునికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు గుర్తించి 108 అంబులెన్స్ ద్వారా ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సంక్రాంతి రైతు ఇంట కాంతిని నింపాలి

మంత్రి సీతక్క సహకారం మరువలేనిది.

జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి.

రైతులకు పట్టు వస్త్రాలు పంపిణీ.



**మంగపేట జనవరి14, ప్రభాత వార్త.** వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వాహించారు. సంక్రాంతి పండుగ రైతుల జీవితాల్లో కొత్త కాంతిని నింపాలని ఆ దిశగా ప్రభుత్వాల సహకారం, ప్రకృతి కరుణ ఉండాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబ శివరెడ్డి అన్నారు. బుధవారం మంగపేట మండలం అకినేపల్లి మల్లారం గ్రామంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నాసిరెడ్డీ సాంబశివరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయరంగ అభివృద్ధిలో మంత్రి శీతక్క సహకారం మరువలేనిదన్నారు సంక్రాంతి పర్వదినం వ్యవసాయ రంగానికి ప్రతీకగా రైతులు భావిస్తారని అన్నారు ఈ మకర సంక్రాంతి పర్వదిన సందర్భంగా వివేక ఎ ఫ్పి ఓ , వికాస్ అగ్రి ఫౌండేషన్ మరియు వికాస్ ఫర్టిలైజర్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు జరీ పట్టు వస్త్రాలను బహుకరించటం ఈ కార్యక్రమంలో తాను కుటుంబ సభ్యులతో హాజరు కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని సాంబశివరెడ్డి అన్నారు తమ సంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా రైతుల కోసం ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని ఈ సంవత్సరం ఎంపిక చేసిన తొంబై మంది రైతులకు పట్టు వస్త్రాలను బహూకరించినట్లు ఆయన తెలిపారు తమ సంఘం పరిధిలోని రైతులందరికీ ఉచిత ప్రమాద బీమా పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని ఇందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించినట్లు సాంబశివ రెడ్డి ప్రకటించారు అనంతరం సంక్రాంతి కానుక గా రైతులకు జరి పట్టు రామ్ రాజ్ పంచలు చొక్కా ల ను సాంబశివరెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి కి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి కటుకూరు శేషయ్య ధూళిపాల బాలకృష్ణ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్ మొయినుద్దీన్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రాజమల్ల సుకుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న జిల్లా పేసా కమిటీ అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు దొడ్డ భాస్కర్ రమేష్ కృష్ణారెడ్డి పెండ్యాల హరి కృష్ణ వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్లు చెట్టుపల్లి తిరుపతిరావు జడ్డి పూర్ణ ప్రసాద్ నేలపట్ల శేషారెడ్డి వంద మందికి పైగా స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహుతైన కేన్ ప్రాంతంలో హృదయ విధాకరం

డా. సుతారి సతీష్



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** గత సోమవారం రామప్ప పాలంపేట గ్రామ శివారులో గల 53 ఎకరాలలో విస్తరించియున్న కేన్ రక్షిత ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల జరిగిన నష్టం అంతాఇంతా కాదని, దానిని పూడ్చుడం చాలా కష్టం అని వృక్ష శాస్త్రవేత్త డా. సుతారి సతీష్ అన్నారు. బుధవారం సంఘటన జరిగిన ప్రదేశానికి చూడడానికి పరిశోధక బృందంతో వచ్చిన ఆయన అగ్నికి ఆహుతైన కేన్ ప్రాంతం ను పరిశీలించి ఆవేదన వెలిబుచ్చారు. పైకి చూడడానికి ఏదో అగ్ని ప్రమాదం లా కనబడుతున్నా, అది స్వార్థప్రయోజనాల కోసం కొంతమంది కలిసి మూకుమ్మడిగా రక్షిత ప్రాంతానికి చేసిన తీవ్ర నష్టం అని అన్నారు. చాలా తడిగా ఉన్న ప్రాంతంలో అంత ఉవ్వెత్తున మంటలు ఒకేసారి వ్యాప్తి చెందడానికి అవకాశం తక్కువ అని, ముందస్తు ప్రణాళిక తో స్థలాన్ని కబ్జా కోరల్లోకి తీసుకెళ్లడానికి అగ్నిని తొందరగా వ్యాప్తి చేసే, మంటల తీవ్రతను పెంచే పదార్థాలని అధునాతన పరికరాలు ఉపయోగించి ఆ ప్రాంతమంతా చల్లి, తర్వాత నిప్పు అంటించడం జరిగిందని అనుమానం వ్యక్తం చేశారు,, కేన్ రక్షిత ప్రాంతంలో ఉన్న జీవవైవిధ్యాన్ని పూర్తిగా భస్మం చేశాయని తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. సమయానికి ఫైర్ సిబ్బంది, అటవీ సిబ్బంది, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది చేరుకొని నష్ట తీవ్రతను తగ్గించినా, జరగాల్సిన నష్టం జరిగిపోయిందని వాపోయారు. సుమారు ఎకరం విస్తీర్ణంలో కేన్ మొక్కలు, వాటికి అనుబంధంగా ఉన్న మందు మొక్కలు, 1 తానిక్కాయ, 2 తాటి చెట్లు, 6 దుండిలమ్, 1 తురాయి, 6 పచ్చారు, 1 టేకు, 1 బుడదర్మి చెట్లు పూర్తిగా దగ్ధ మయ్యాయని, అగ్నికి ఆహుతైన ప్రాంతం లో మంటల దాటికి చనిపోయిన కౌజు పిట్టల మాంసపు ముద్దలు, కాలిపోయిన గుడ్ల పొచ్చులు, నత్త గుల్లలు, వంటి వాటితో చాలా హృదయ విదారక పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు.. దీనికి తోడు ఈ మధ్యకాలంలో చెత్త వేయడం, మృతదేహాలను పూడ్చి పెట్టడం లాంటివి చేస్తూ, అరుదైన కేన్ రక్షిత ప్రాంతం ను నామరూపాలు లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఇట్టి అన్ని సంఘటనలపై, సమగ్ర విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. అటవీ అధికారులు ఇప్పటికైనా ఈ ప్రాంతంపై దృష్టిసారించి, శాశ్వత ప్రాతిపదికన కేన్ ప్రాంతం చుట్టూ కందకంతో పాటు, చైన్ లింక్డ్ ఫెన్సింగ్ ఏర్పాటు వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. కేన్ రక్షిత ప్రాంతాన్ని పరిశీలించిన వారిలో ఎమ్. నాగరాజు, శ్రీనివాస్, మధు, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## కమలాపురంలో వైభవంగా గోదాదేవి అమ్మవారి కల్యాణం

ముగిసిన ధనుర్మాస పూజలు.



**మంగపేట జనవరి14, ప్రభాత వార్త.** మంగపేట మండలంలోని కమలాపురం లో ఉన్న శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రతీ సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో ధనుర్మాస ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వాహిస్తారు. అందులో భాగంగా నిర్వహించే గోదాదేవి అమ్మవారి కల్యాణ మహోత్సవం బుధవారం కమలాపురం శ్రీసితారామ చంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో అర్చకుల వేదమంత్రోచ్చాణల మధ్య వైభవంగా జరిగింది. స్వామివారిని కల్యాణం చేసుకునేందుకు గోదాదేవి అమ్మవారు ధనుర్మాసంలో నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో స్వామివారిని తిరుప్పావై పారాయణంతో మేల్కొలిపి పూజించి ప్రసన్నం చేసుకుంటుందని ఆలయ పండితులు ప్రతాపురం శ్రీనివాసా చార్యులు, అర్చకులు ప్రతాపురం వంశీకుమారాచార్యులు తెలిపారు. సంవత్సరంలో ఈ ఒక్కరోజే వేంకటేశ్వరుడితో గోదాదేవి పరిణయాన్ని చూసే భాగ్యం కలుగు తుందని గోదాదేవి కల్యా ణోత్సవం సాక్షాత్తు తిరుమలలో జరుగుతున్నట్లుగా అనుభూతి కలుగుతుందని భక్తులు పేర్కొన్నారు. భక్తులు అమ్మవారికి, స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణోత్సవంతో ఆలయ ప్రాంగణం గోవిందనామ స్మరణలతో మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేసారు. తీర్థప్రసాదాలు అందజేశారు. గోదాదేవి కల్యాణంతో ధనుర్మాస పూజా కార్యక్రమాలు నేటితో ముగిశాయని పూజారులు తెలిపారు.

## వెంకటాపూర్‌లో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ నేపథ్యంలో మండల కేంద్రంలోని హై స్కూల్ ఆవరణలో సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు మాట్లాడుతూ హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి ముగ్గులని అన్నారు .ఇంటి ముందు ముగ్గులు వేస్తే ఇల్లు అందంగా కనిపిస్తుందని పెద్దల నుంచి వస్తున్న సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని కోరారు. ఈ పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.

## ఏటూరునాగారం వార్త

## మలాపురం రామాలయం వద్ద భోగి మంటలు

మంగపేట జనవరి14, ప్రభాత వార్త.



మంగపేట మండలంలోని కమలాపురం లో శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 5గంటలకే గుడి ముందు ఏర్పాటు చేసిన కర్రలకు నిప్పు అంటించి భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమం లో పూజారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బుస్సాపురం గ్రామంలో ముగ్గుల పోటీలు

గోవిందరావుపేట ప్రభాతవార్త



మండలంలోని బుస్సాపురం గ్రామంలో, బుధవారం నాడు లక్నవరం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బుస్సాపురం సర్పంచ్ పాలెం యాదగిరి ముఖ్య అతిథిగా విచ్చేయగా వారి ఆధ్వర్యంలో బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి కండెల మానస, రెండవ బహుమతి వడ్లకొండ ప్రవళికమూడవ బహుమతి దీకొండ శ్రీజ, గెలుచుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం లో గెలిచిన వారికి గ్రామ నూతన పాలకవర్గం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు బహుమతులు ప్రదానోత్సవం చేయడం జరిగినది. గ్రామ సర్పంచ్ పాలెం యాదగిరి, ఉప సర్పంచ్ రహీమ్ పాషా వార్డు సభ్యులు బేతి దేవేందర్ రెడ్డి, తోలెం రమాదేవి, ఏడవెల్లి వాణి, ఉసం లావణ్యాపాయం యాదయ్య, మాట్లాడుతూ లక్నవరం వెల్ఫేర్ అసోసియేషన్ కు అభినందనలు తెలియజేయడం జరిగినది. లక్నవరం వెల్ఫేర్ అసోసియేషన్ భవిష్యత్ లో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మరియు సేవ కార్యక్రమాలు నిర్వహించాలని వాటికి పాలక వర్గం సహాయ సహకారాలు ఉంటాయని సర్పంచ్ అన్నారు.

## మీసేవ నిర్వాహకుడు వీరకిషోర్ ఆత్మ హత్య

మద్యానికి బానిసయ్యాడని బంధువుల ఆరోపణ.




**మంగపేట జనవరి14, ప్రభాత వార్త..** మంగపేట మండల కేంద్రానికి చెందిన మీసేవ నిర్వహికుడు తాళ్లపెల్లి వీరకిశోర్ (42) సంవత్సరాలు మంగళవారం రాత్రి ఇంటిలో ఉన్న ఫ్యాన్ కి ఊరేసుకుని ఆత్మహత్య కు పాల్పద్దాడని భార్య స్వాతి బుధవారం మంగపేట పోలీస్ స్టేషన్ లో కేసుపెట్టినట్లు ఎస్ ఐ టీ వీ ఆర్ సూరి తెలిపారు. వివరాలు తెలిపారు వ్యక్తి గత కారణాలతో కొద్ది నెలల నుండి మద్యానికి బానిస అయి రోజు మద్యం తాగేవాడని తాగుడు మానేయమని అతని భార్య అయిన తాళ్లపెల్లి స్వాతి మృతుడికి ఎన్ని సార్లు చెప్పిన వినేవాడు కాదని, ఈ క్రమంలో నిన్న మంగళవారం రాత్రి తాగి ఇంటికి రావడంతో తాగుడు మానేయమని అతని భార్య మందలించినందుకు, క్షనీకావేశానికి లోనై రాత్రి పడుకున్నాడని ఉదయం లేచేసరికి ఉదయం గంటల సమయంలో బెడ్ రూములోని సిలింగ్ ఫ్యాన్ కు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని చనిపోయాడు. మృతుడి భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదని కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.

## జోరందుకున్న ఐలోని జాత పోటెత్తిన భక్తజనం

- పసుపు మయమైన ఆలయ ప్రాంగణం
- స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు
- ఘనంగా భోగి ఉత్సవాలు
- నేడు మకర సంక్రాంతితో వేలాదిగా తరలిరానున్న భక్తులు



**ఐనవోలు,ప్రభాతవా**



తెలంగాణలో జానపద జాత రగా పేరుగాంచిన ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి జాతర జోరందుకుంది.భోగి పర్వది నాన్ని పురస్కరించుకొని బుధ వారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరగగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వేలాదిగా భక్తులు తరలి రావడంతో ఆల య ప్రాంగణమంతా భక్తజనం తో కిక్కిరిసింది.ఐలోని మల్ల న్న దండాలో మమ్మేలు మా స్వామి సల్లంగా సూడు కోరిన కోరికలు తీరితే కోడం కడతాం గండాలు తీరితే గండ దీపం పె డతా... పంటలు పండితే పట్నాలు వేస్తాం.. పిల్ల జెల్లా సల్లంగుంటే శే వలు తీస్తాం అంటూ భక్తకోటి ప్రాణమిల్లు తున్నది.ఆలయ పరిసరాలలో శివనామ స్మరణతో శివసత్తుల పూనకం భక్తి పరవశంతో భక్తి భావాన్ని చాటారుశివశక్తుల పూనకాలు దప్పుచప్పులు, డమరుక నాదాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. శివశక్తుల విన్యాసాలు,నృత్యా లు అలరించాయి.మొక్కులు తీర్చేందుకు భక్తులు,ఓ గ్గు పూ జార్ల డమరుక హోరు,టెంకా య బంధనాలు,భక్తులు బో నాలు చేసి ఎల్లమ్మ తల్లికి, స్వామివారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు.ఒగ్గు పూజారులు పట్నాలు వేసి మ ల్లన్న స్తుతించారు.బోనాలపై దీపాలు వెలిగించి భక్తి పరవ శంతో శివతాండవం చేస్తూ ఆల యం చుట్టూ ప్రదక్షి ణ చేశారు. ఆలయాల అభివృద్ధిపై చిత్తశు ద్ధితో మా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.ఆలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ నుండి 2కోట్లు కేటాయిమన్నా రు.సమ్మక్క సారలమ్మ జాతర ను 250 కోట్ల నిధులతో అభి వృద్ధి చేస్తున్నామన్నారు.బాసర నుండి భద్రాచలం వరకు ఆధ్యా త్మిక సర్క్యూట్ ఏర్పాటు చేస్తా మన్నారు.భక్తులు సమర్పించి న బంగారంతో ఆభరణాలు చేయించి దేవుళ్ళను ముస్తాబు చేస్తామన్నారు.గోదావరి వెంట ఉన్న ప్రతీ ఆలయాన్ని డెవలప్ చేస్తున్నామన్నారు.పుష్కరాల నిర్వహణలో తెలంగాణ ముం దుంది అన్నారు.టూరిజంలో నంబర్ 1గా నిలిపి ఆదాయం పెంచుతామన్నారు.ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**.శాయంపేట,జనవరి 14,(ప్రభాతవార్త**

)పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణలక్ష్మి ్మ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి ్మ, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని వెల్లడించారు. అర్హులైన 57 మంది కళ్యాణ లక్ష్మి ్మ షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.57,06,612, 32 మందికి రూ.10,50,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. వీటితోపాటు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ




వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్(బుజ్జన్న), స్థానిక ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎం పీడీవో ఫణి చంద్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచి ్చరెడ్డి,మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నిమ్మల రమేష్, దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, మార్కండేయ, రేణిగుంట్ల సదయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదు నాగరాజ్ వివిధ గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి జాతరలో పోటెత్తిన భక్తజనం

**వీర బోనాన్ని ఆసక్తిగా తిలకించిన భక్తులు**

**ఆకట్టుకున్న వీర ముష్టుల నృత్యాలు**


**భీమదేవరపల్లి: జనవరి 14 (ప్రభాతవార్త**



)హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం భోగి పండుగ సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడానికి బారులు తీరారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన గుమ్మడికాయ, కోరమీసాలు, కోడె మోక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సందడితో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. కోరిన కోర్కెలు తీర్చే కొరమీసాల స్వామిగా శ్రీ వీరభద్ర స్వామి ప్రసిద్ధి చెందారు. ప్రతి ఏటా బోగి, సంక్రాంతి పండుగ రోజున స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుంటారు.వీర బోనం సమర్పించి ఉపవాస దీక్షను విరమించారు. దీక్ష విరమణ అనంతరం రెండు గ్రామాల కుమ్మరుల ఎడ్ల బండ్లు స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షణ చేయడం జరిగింది. కుమ్మరుల బండ్లు తినకుండా మిగతా బండ్లు తిరగమని ఆనవాయితీగా వస్తుందని భక్తులు చెబుతున్నారు. అనంతరం మిగతా గ్రామాల నుండి వచ్చిన ఎడ్లబండ్లు ప్రదక్షణలు చేశారు. కుమ్మరి కులస్తుల వీర బోనాలతో కొత్తకొండ జాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయి.




## వార్త " క్యాలెండర్ ఆవిష్కరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర.



**శాయంపేట,జనవరి 14,(ప్రభాతవార్త**

)జాతీయ వార్త తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా " వార్త " దినపత్రిక ప్రజల పక్షాన నిలుస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో కీలకపాత్ర పోషించిందని అన్నారు. నిజాన్ని నిర్భయంగా నిరంతరం వాస్తవాలను ప్రజలకు చేరవేస్తూ విశ్వసనీయతను కాపాడుతున్న పత్రిక యాజమాన్యానికి,ప్రతినిధులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ఫణి చంద్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు, మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి,మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు, పత్తిపాక గ్రామ సర్పంచ్ గజ్జి ఐలయ్య, కుక్కల తిరుపతి, కొమ్ముల పరమేశ్వర్, వల్లెపు దిలీప్, చంద్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీరభద్ర స్వామిని దర్శించుకొనున్న మంత్రులు

**భీమదేవరపల్లి: నవంబర్ 14 (ప్రభాతవార్త)**

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామిని మంత్రి పొన్నం ప్రభాకర్ , మంత్రి కొండ సురేఖ గురువారం రోజున దర్శించుకొనున్నారు. ఎల్కతుర్తి లో జంక్షన్ కూడలి వద్ద అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కి స్వాగతం పలకనున్న మంత్రి పొన్నం ప్రభాకర్. అనంతరం కొత్త కొండ శ్రీ వీరభద్ర స్వామి వారిని ఇద్దరు మంత్రులు దర్శించుకున్న కోనున్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**దామెర మండలం: జనవరి 14, (ప్రభాతవార్త)**

మండలంలోని ఊరుగొడ వద్ద బైక్ అదుపుతప్పి పడిపోయిన ఘటనలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిందని ఎస్సై కొంక అశోక్ బుధవారం తెలిపారు. ఊరుగొండ వద్ద బైక్ అదుపుతప్పి పడిపోయింది. ఈ ఘటనలో సురేందర్, రమాదేవికి తీవ్రగాయాలయ్యాయి.

## రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలన కక్షలతోని, ప్రతీకార చర్యలతో కొనసాగుతోంది

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

జనవరి 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలన కక్షలతోని ప్రతీకార చర్యలతోని కొనసాగుతుందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. రేవంత్ రెడ్డి ఫోటోలను మార్ఫింగ్ చేశారని, మంత్రులపై వార్తలు రాశారని పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నారు. అర్ధరాత్రి అని చూడకుండా, ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, విచారణ, ముందస్తు సమాచారం ఇవ్వకుండా జర్నలిస్టులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం, అరెస్టులను ఖండిస్తున్నాం. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఫోటోలను మార్చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు, ప్రజాస్వామ్యంలో ప్రజలందరికీ సమాన హక్కులు ఉంటాయి. 420 హామీలను నెరవేర్చలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే డైవర్షన్ పాలిటిక్స్ తో ముందుకు పోతున్నారు. గత మూడు నాలుగు రోజుల నుండి జిల్లాల పునర్ వ్యవస్థీకరణను బయటికి తీసుకువచ్చారు. నిస్వార్థంతో పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత రావలసిన బెనిఫిట్స్ ఇవ్వడం లేదు. నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలోని పెన్షనర్లకు పెన్షన్ పెంపు చేస్తామని అన్నారు, రైతుబంధు సక్రమంగా ఇవ్వడం లేదు, బోనస్ బోగస్ అయ్యింది420 హామీలు, 6 గ్యారంటీల అమలు మరచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారుగతానికి అదనంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత గల ప్రభుత్వం దానికి భిన్నంగా జిల్లాలు కుదిస్తాం, మార్చేస్తాం అనే బాధ్యతారాహిత ప్రకటనలతో గందరగోళం సృష్టించి వారి ఉపాధి అవకాశాలను దెబ్బతీయడం అత్యంత దుర్మార్గం.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పే మాట తప్పారు. రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలి. 365 రోజుల్లో 2 లక్షల ఉద్యోగాలు అని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 750 రోజులు గడిచాయి. అభివృద్ధి పనులు పూర్తి కాలేదు, మంత్రులు వంద సంవత్సరాలకు కావలసినంత అభివృద్ధి చేస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉంది, ఏర్పాట్లు పూర్తి స్థాయిలో కాలేదు. నా దృష్టిలో తక్కువ సమయం, తక్కువ విస్తీర్ణలో జరుగుతున్న మేడారం జాతర కుంభమేళా కంటే పెద్దది.మేడారం పండుగకు జాతీయ హోదా కావాలని నాడు బీఆర్ఎస్ డిమాండ్ చేసింది, కాంగ్రెస్, బీజేపీలు హోదా కల్పించలేదు కదా... కాంగ్రెస్ పార్టీ జాతరకు సరిపడా నిధులను కేటాయించలేదు.కాంగ్రెస్ నాయకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసమే పని చేస్తున్నారు. చేయ చేతకాదు చెడగొట్టుటకు తగదునమ్మ అన్నట్టు ఉంది ఇది రేవంత్ రెడ్డి నిర్వాకం. బీఆర్ఎస్ పార్టీపై 2001 నుంచి మాట్లాడుతున్నారు. మహేష్ కుమార్ గౌడ్ కాదు కద... వేరే ఎవరు వచ్చిన బీఆర్ఎస్ పార్టీని ఏం చేయలేరు. కార్యక్రమంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం, కార్పొరేటర్లు సోదా కిరణ్, చెన్నం మధు, నాయకులు ఇమ్మడి రాజు, ఎండీ నయీమొద్దీన్, శోభన్, సల్వాజీ రవీందర్ రావు, పానుగంటి శ్రీధర్, జుబేర్, ఎండీ గౌస్ ఖాన్, ఏలిషా, సౌరం రఘు, సంపతి రఘు, ఎస్కె మహిమూద్, తక్కళ్లపల్లి వినీల్ రావు, ఇమ్మడి స్నేహిత్, జేకే, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల అరెస్టును ఖండిస్తున్నాం

### టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ

**వరంగల్ సిటి జనవరి14 ప్రభాతవార్త**

ఎలాంటి నోటీసు,సెర్చ్ వారంట్ ,దర్యాప్తు గాని లేకుండానే జర్నలిస్టుల ఇండ్ల ల్లోకి వెళ్ళి ముగ్గురు జర్నలిస్టులను అరెస్ట్ చేయడాన్ని టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఖండించింది. ఈ మేరకు టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్,జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఆనంతుల రమేష్ లు



బుధవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. అర్ధరాత్రి జర్నలిస్టుల కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యేలా పోలీసులు వ్యవహరించిన తీరు గర్హనీయమని పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని పోలీసులను డిమాండ్ చేశారు. వార్తల ప్రసారంలో అభ్యంతరం ఉంటే ప్రెస్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేసే అవకాశం ఉన్నా పట్టించుకోకుండా ఇష్టానుసారం వ్యవహరించడం భావ్యం కాదన్నారు. వార్తల ప్రచురణ, ప్రసారాలకు మీడియా యాజమాన్యాలే బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

## బిజెపిహనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాదారపు శివకుమార్

**గీసుకొండ ప్రభాతవార్త**



హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా గీసుగొండ మండలంలోని గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్ల వీలిన గ్రామానికి చెందిన రాదారపు శివకుమార్‌ను నియమిస్తూ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి గారు (1401 2026) బుధవారం రోజున ప్రకటించారు. ఈ సందర్భంగా రాదారపు శివకుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థిదశ నుండి ఏబీవీపీలో పనిచేశానని, 2000 సంవత్సరం నుండి 2007 వరకు బిజెపి కార్యకర్తగా, పోలింగ్ బూత్ అధ్యక్షునిగా, శక్తి కేంద్ర ఇన్చార్జిగా, క్రియాశీల సభ్యునిగా 2007 నుండి 2010 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా గీసుగొండ మండల ప్రధాన కార్యదర్శిగా, 2010 నుండి 2013 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కిసాన్ మోర్చాజిల్లా కార్యదర్శిగా, 2014 నుండి 2017 వరకు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా, 2017 నుండి 2020 వరకు బిజెపి జిల్లా కార్యదర్శిగా, 2020 నుండి 2022 వరకు రెండవసారి జిల్లా కార్యదర్శిగా,2022 నుండి 2025 వరకు వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గా కోన సాగుతూ బిజెపి పార్టీ సంస్థాగతంలో భాగంగా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని బిజెపి నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, నాకు పదవి రావడానికి కృషిచేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి గారికి, డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు గారికి, రావు పద్మ గారికి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారికి, డాక్టర్ విజయ చందర్ రెడ్డి గారికి మాజీ ఎమ్మెల్యేలు,జిల్లా రాష్ట్ర డివిజన్ నాయకులకు కార్యకర్త మిత్రులకు పేరుపేరునా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానాని అన్నారు.

## విజయవంతంగా ముగిసిన క్రీడా పోటీలు

**చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త**



మండల కేంద్రం చెన్నారావుపేటలో గత నాలుగు రోజుల పాటు కొనసాగిన క్రీడా పోటీలు బుదవారం విజయవంతంగా ముగిశాయి. చెన్నారావు పేటకు చెందిన పిట్టల విజయ జ్ఞాపకార్థం గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్యరెడ్డి సహకారంతో గ్రామ యువత ఆధ్వర్యంలో సిద్దార్థ గురుకుల విద్యాలయంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. మొత్తం మండలంలోని 17 క్రికెట్ టీమ్‌లు తరలివచ్చి పోటిల్లో పాల్గొన్నాయి. కాగా ఈ పోటీల్లో అమినాబాద్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ క్రికెట్ జట్టు విజేతగా చెన్నారావుపేట, పవన్‌జట్టు రన్నారాఫ్‌గా నిలిచాయి. అలాగే విజయ్ బస్ట్ బౌలర్‌గా యాకోబు బెస్ట్ బ్యాట్‌మెన్‌గా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి క్రికెట్ పోటీలు ఎంతో ఉత్సాహంగా జరిగాయన్నారు ఇదే క్రీడా స్పూర్తితో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే యువతకు, విద్యార్థులకు దోహదపడుతాయన్నారు. అలాగే తల్లి జ్ఞాపకార్థం క్రీడలు చేపట్టేందుకు ముందుకువచ్చిన పాత్రికేయుడు పిట్టల కుమారస్వామిని ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిది కంది కృష్ణచైతన్యరెడ్డి, కుసుమ నరేందర్, దీరజ్, సాయివరణ్, రాకేష్, సామ్యేల్, రాజు, సంతోష్, కుషల్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాలలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్మారక క్రీడోత్సవాల ప్రారంభం

**గీసుగొండ ప్రభాతవార్త.**



ఈరోజు కొమ్మాల గ్రామంలో కామ్రేడ్ గట్టు లింగారెడ్డి, కన్నెబోయిన సాంబయ్య, క డారి వెంకన్న స్మార్తకార్థం డి వై ఎఫ్ ఐ 20 వ వార్షిక మండల సాయి సంక్రాంతి క్రీడోత్సవాలు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబమూర్తి, డివైఎఫ్ఐ మాజీ నాయకులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తొగిటి బ్రహ్మచారి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయడానికి శారీరక ,మానసిక ఉల్లాసానికి ఆటలు నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల ఒలంపిక్స్ లో మన దేశం చాలా వెనుకబడి ఉంది. డివైఎఫ్ఐ అందరికీ విద్య ,ఉపాధి అవకాశాలు కావాలని పోరాటం చేస్తుందని అన్నారు. ప్రతి మండలానికి ఒక క్రీడా ప్రాంగణము ప్రభుత్వము ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొమ్మాల మాజీ సర్పంచ్ గట్టు అశోక్ రెడ్డి, కన్నెబోయిన ప్రవీణ్, ఉప సర్పంచ్ బట్ట మేకల శివకుమార్, సూర్య తండా గ్రామసర్పంచ్ బానోతు రాఘవేంద్ర విశ్వనాథపురం సర్పంచ్ ధరావత్ జ్యోతి, దసురు థంగ్రామపంచాయతీ సర్పంచ్ కే లోతు అమృత క్రీడాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య ,మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎన్. రత్నమాల పాల్గొన్నారు. డివైఎఫ్ఐ గ్రామ కమిటీ అధ్యక్ష ,కార్యదర్శులు కొన్నడ రాజకుమార్, జక్కుల రాజకుమార్ సహకార్య దర్శి గాదం చరన్ ,కడారి మహేష్, ఉపాధ్యక్షులు కడారి శేషాద్రి, మైల విష్ణు తే,పిట్టలరాజకుమార్ ,భోలశివకుమార్ తంగళ్ళపల్లి అభిలాష్ గదం రాజకుమార్ కడారి విశ్వంత్ దునికి భరత్ లు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

**దుగ్గొండి, జనవరి 14, ప్రభాతవార్త**

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మద్రిపల్లి గ్రామంలో బుదవారం పొన్నాల సంజీవరెడినడ జ్ఞాపకార్థం సందర్భంగా ఆటలను నిర్వహించారు. ఆటటతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. అనంతరం బీఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్‌ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ద్యాగం సుజాత, మాజీ సర్పంచ్ స్వామి, అంబీర్ రమేష్, ఎరుకల ప్రశాంత్, సాయివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ వార్త

## ఘనంగా రంగవల్లుల పోటీలు

### విజేతలకు బహుమతి ప్రధానం చేసిన మాజీ ఎంపీపీ

**నల్లబెల్లి, జనవరి 14, ప్రభాతవార్త**



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని నారక్కపేట గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లుల (ముగ్గుల)పోటీలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో విజయం సాధించిన మహిళలకు స్థానిక సర్పంచ్ దండెం సంపత్ అధ్యక్షతన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ. బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో మహిళల్లో ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన గుర్తు చేశారు. సోదరీమణులు వేసిన ముగ్గులు ఆలోచనలు చేసే విధంగా ఉన్నాయని ఆయన మహిళలను పొగిడారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి సర్పంచ్ నాగెల్లి. జ్యోతి ప్రకాష్ మాజీ సర్పంచ్ నానబోయిన. రాజారాం. స్థానిక ఉపసర్పంచ్ సూరబోయిన రాంబాబు. మాజీ ఎంపీటీసీ గుండాల రాజ కొమురయ్య వార్డు సభ్యులు. స్థానికులు నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ బాబు యువసేన ఆధ్వర్యంలో పతంగులు పంపిణీ

**వరంగల్ సిటీ జనవరి 14 ప్రభాతవార్త**

మకర సంక్రాతి సందర్భంగా నగరంలోని 28వ డివిజన్ పిన్నవారి వీధిలో వరంగల్ జిల్లా మహేష్ బాబు యువసేన ఆధ్వర్యంలో పతంగులు మాంజాలు చెరకాలు పంపిణీ చేశారు. వినూత్న రీతిలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పతంగులు పంపిణీ చేయడం మహేష్ బాబు అభిమానులు కొత్తవిధనాని చాటారు. సుమారు 500 మందికి పతంగులు మాంజాలు చరకాలు పంపిణీ చేయడం పండగ అభిమానులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి ముందు ముగ్గులు వేసుకొని పిండి వంటలు చేసుకుని డాబాలపై వార్బార్ బిల్డింగ్ లపై గాలిపటాలని ఎగరవేస్తూ పండగ నిర్వహించు కున్నారాని తెలిపారు. మన తెలంగాణ సంస్కృతిని చాటుతూ గొప్ప పండుగగా చాటి చెప్పుకుంటూ అందరం కూడా మన మాంజాలు మన పతంగులే వాడాలని కోరారు. చైనా మాంజలు చైనా దారాలు వాడొద్దని విజ్ఞప్తి చేస్తూ నగర ప్రజలకు భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మహేష్ బాబు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రోడ్డుమాసోత్సవాలలో రంగవల్లులు

**జనగామ టౌన్, జనవరి 14 ప్రభాతవార్త :**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం




రవాణాశాఖ ఆధ్వర్యంలో రంగవల్లుల కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో చాలామంది మహిళలు పాల్గొని రోడ్డు భద్రత సంబంధించిన రంగవల్లులు ప్రదర్శించారు. ఈ యొక్క కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత క్రీడల వైపు ఆసక్తి కనబరచాలి

**బచ్చన్నపేట, జనవరి 14 ప్రభాతవార్త :**
యువత క్రీడలవైపు ఆసక్తి కనబరచాలని చిన్నరామంచర్ల సర్పంచ్ ఎండి ఆజామ్ అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండలం చిన్నరామన్‌చర్ల



గ్రామంలో కీర్తిశేషులు పిన్నింటి మాధవరెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూ.5వేలు మాజీ సర్పంచ్ కావ్య శ్రీ బాపురెడ్డి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆజామ్, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి హరిబాబుగౌడ్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్‌లు క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ యువత అన్నిరంగాల్లో ముందుండాలని, క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. యువతచెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కావ్యశ్రీ బాపిరెడ్డి, ఉపసర్పంచ్ కంత్రి యాదయ్య, వార్డు సభ్యులు, పలుపార్టీల నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పతంగులు ఎగిరేసిన యువకులు

**జనగామ కల్చరల్, జనవరి 14 ప్రభాతవార్త :**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలో యువకులు పతంగుల పండగను ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పతంగులతో ఆకాశం కళకళలాడగా, కాలనీ మొత్తం పండుగ వాతావరణంతో సందడిగా మారింది. జనగామ జిల్లా దాతృత ఫౌండేషన్ అధ్యక్షులు ఉప్పలరాజు మాట్లాడుతూ ప్రతీసంవత్సరం మాఇంటి పైన జాగ్రత్తగా స్నేహితులతో కలిసి పతంగుల సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. చిన్నాపెద్దా తేడాలేకుండా అందరం కలిసి ఆనందంగా పతంగులు ఎగరవేస్తామని తెలిపారు. ఈ పండుగ ద్వారా స్నేహబంధాలు మరింత బలపడుతాయని, పతంగుల సంబరాలు మన సంప్రదాయం, సంస్కృతిని గుర్తు చేస్తాయని రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచు శ్రీకాంత్, రాజు, ప్రవీణ్, పవన్, నిఖిల్, సాయి, అరుణ్, జయప్రకాష్, వినయ్, ఉప్పల సాయి తదితరులు రంగురంగుల పతంగులను ఎగరవేసారు.



## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**బచ్చన్నపేట, జనవరి 14 ప్రభాతవార్త :**
ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్‌పార్టీ మండలనాయకులు కొయ్యడి శ్రీనివాస్ అన్నారు. పోచన్నపేట గ్రామంలో లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం విక్రమార్క మల్లు మంజూరుచేసిన గృహజ్యోతి పత్రాన్ని గ్రామశాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్ ఆధ్వర్యంలో



కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా మండలనాయకులు కొయ్యడి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఆరుహామీల భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా నిరుపేద ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంటును కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, ఈ డబ్బులతో పిల్లల చదువులకు, ఆరోగ్యానికి, కుటుంబాలకు నిత్యావసర సరుకుల అవసరాలకు వినియోగించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రజలు చెల్లించవలసిన 3593 కోట్ల విద్యుత్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుందని ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఇది నిదర్శనమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతపండు అంజయ్య, శివరాములు, జూల కిష్టయ్య, గట్టు మల్లేశం, విద్యుత్ అధికారులు ఏఎల్ఎం మహేష్, విలాసర్ గౌడు, సంఘని రాజు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతిపండుగ సందర్భంగా బహుమతులు ప్రధానం

**రఘునాథపల్లి, జనవరి 14 ప్రభాతవార్త :**
సంక్రాంతిపండుగ పురస్కరించుకొని రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం గ్రామంలో ఆయుష్మాన్ హాస్పిటల్ సౌజన్యంతో సంక్రాంతి ముగ్గులపోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ




సందర్భంగా గ్రామసర్పంచ్ డేగల రాజశేఖర్, డాక్టర్ కల్నల్ బిక్షపతి, రుద్రరాజు మాట్లాడుతూ పల్లె సంస్కృతి మర్చిపోకుండా ప్రతిఒక్కరు సమాజంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జైన రమేష్, డైరెక్టర్ లాయర్ బద్రీనాథ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కట్ల సదానందం, ముదిరాజ్ గ్రామ ఉపసర్పంచ్ బోనాష్ కొమురయ్య, వార్డు మెంబర్లు, గ్రామ మహిళలు, పెద్దలు పాల్గొని విజేతలుగా గెలిచిన వారికి బహుమతులు అందించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నాగిరెడ్డిపల్లిలో సంక్రాంతి పండుగ క్రీడోత్సవాలు

**బచ్చన్నపేట, జనవరి 14 ప్రభాతవార్త :**
సర్పంచ్ బంగారు రవీందర్, ఉపసర్పంచ్ చేట్కూరి రాజు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కుక్కల బాలకిషన్ ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిన క్రీడోత్సవాలు ఈ కారిక్రమంలో పాల్గొన్నవారు. తాతిరెడ్డి శశిధర్‌రెడ్డి, సార్ల కిష్టయ్య, వెల్దండ రవి, మామిడాల విజేందర్, గొల్లపల్లి సుమన్, ఎస్‌కే సయ్యద్, ఎస్.కె గోరిమియ, అన్వర్, కర్రె మహేష్, గొల్లపల్లి రాజు, మామిడాల కర్ణాకర్, దుగ్యాని రవి, గూడెంల శ్రీను, గూడెంల రాజు, గూడెంల నవీన్ తడక పెల్లి కనకయ్య, బత్తిని వెంకటేష్, మంతపురి సురేష్, ఎస్.కె గుంశాల్, ఎస్కె అక్బర్ తదితరులు పాల్గొన్నారు. క్రికెట్ ప్రథమ బహుమతి అజిత్ టీం, ద్వితీయ టీం గొల్లపల్లి శ్రీకాంత్ గెలిచారు. వాలీబాల్ టోర్నమెంట్లో మొదటి బహుమతి అభి టీం, ద్వితీయ బహుమతి కుమార్‌టీం గెలుపొందారు. వీరందరికీ నగదు బహుమతితో పాటు షీల్డ్‌లు అందించారు.



# జనగామ వార్త

## మేకలగట్టులో బాలవికాస వాటర్‌ప్లాంట్ ప్రారంభం

**రఘునాథపల్లి, జనవరి 14 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలంలోని మేకలగట్టు గ్రామంలో బాలవికాససంస్థ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్ బుధవారం ప్రారంభించారు. మేకలగట్టు



గ్రామప్రజలకు మంచినీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేయడం జరిగిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ ఏ.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మేకలగట్టు గ్రామసర్పంచ్ ఇల్లెందుల రవి, బాలవికాస అధ్యక్షులు ముక్క పరుశురాములు, ఉప సర్పంచ్ పండుగ హరీష్, మాజీ ఎంపీటీసీ బానోతు బిక్షపతి నాయక్, బాలవికాస కమిటీ సభ్యులు దొంగ వెంకట నరసింహారెడ్డి, ఉడుత సురేష్, మన్నె సత్తయ్య, బొమ్మెన భరత్ గౌడ్, ఎండి.హర్షత్, ఆవునూరి లక్ష్మి, ఉడత సిద్ధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఊరు..వాడ.. భోగి సంబరాలు..

**బచ్చన్నపేట, జనవరి 14 ప్రభాతవార్త :**
భోగి పండుగ సంబరాలను బచ్చన్నపేట మండలవ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో భోగి సందడితో ఊరువాడ కళకళలాడింది. భోగిపండుగను పురస్కరించుకొని మహిళలు ఇళ్ళ ముందు వివిధ రకాల ముగ్గులు వేసి గొబ్బెమ్మలో పేర్చి వినూత్నంగా ముగ్గులు అలంకరించడం విశేషంగా ఆకట్టుకుంది. భోగి పండుగ పురస్కరించుకొని వివిధ దేవాలయాలు భక్తులతో సందడి నెలకొనగా వేకువ జామున పాత వస్తువులు భోగిమంటల్లో వేసి ఆడిపాడుతూ ఈ ఏడాది అన్ని శుభాలు జరగాలని ఆకాంక్షించారు. ముచ్చటగా మూడురోజులు జరుపుకునే భోగివేడుకల్లో భాగంగా పల్లెల్లో సంక్రాంతిశోభ ఉట్టిపడినట్లు కళకళలాడుతుంది.



# పశుసంపదతో ఆర్థిక పరిపుష్టి సాధించాలి

**-ఎంపి, ఎమ్మెల్యేలు**

నర్సంపేట,జనవరి 14, ప్రభాతవార్త

వ్యవసాయంతో పాటు పాడి సంపదను అభివృద్ధి చేస్తూ రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించాలని మహబూబాబాద్ ఎంపి బలరామ్‌నాయక్, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు అన్నారు. శాంతిసేన రైతు సంఘం ఆధ్వర్యంలో పాడిపశువుల అందాల పోటీల నిర్వాహణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి ఎమ్మెల్యేలు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పశువులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని పశువులతోనే పెంట, పెంట ఉంటేనే పంట పండుతుందన్నారు. దినదినం పశుసంపద తగ్గుతుందని వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో రైతులు యంత్రాలపై ఆధారపడి పశువుల పెంపకాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. రైతులు పాడిసంపదను కాపాడితేనే లాభాలు ఉంటాయని పాల ఉత్పత్తి మాంస ఉత్పత్తి గుడ్ల ఉత్పత్తికోసం పశువులతో పాటు పక్షులను కూడా పెంచుకోవాలన్నారు. వ్యవసాయం చేస్తున్న రైతు కూరగాయలు, మాంస కృత్తులకు ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఒక వరంగల్ జిల్లాకే రోజుకు 20వేల లీటర్ల ఆంధ్ర నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గతంలో వ్యవసాయ దారుల ఉంటికి పోతే పాలు చాయ ఇచ్చేవారని



ప్రస్తుతం కూల్ డ్రింకులు ఇస్తున్న పరిస్థితి ఉందన్నారు. 42 సంవత్సరాల నుంచి శాంతి సేనా ఆధ్వర్యంలో పశువుల అందాల పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని సభ్యులు నెలకు వంద రూపాయల పొదుపుతో ప్రారంభించి నేడు 70లక్షల టర్నోవర్ చేయడం అదేవిధంగా మొదట వంద మంది సభ్యులు నేడు 700మందికి పెరగడం హర్షనీయమన్నారు. ప్రభుత్వ పరంగా శాంతిసేనా సంఘానికి తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ హరీష్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్‌కమిటి వైస్ చైర్మన్ హరిబాబు, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, నర్సంపేట మండల మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మాజీ కౌన్సిలర్లు ములుకల వినోద సాంబయ్య, ఎలకంటి విజయ్‌తో పాటు శాంతిసేనా రైతు సంఘం అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, నిర్వాహకులు చిలువేరు కుమారస్వామి, తేరాల యుగేందర్, చిలువేరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

-విజేతలు వీరే....: పశువుల అందాల పోటీల్లో గెలుపొందిన అభ్యర్థులు జోడెడ్ల పోటీల్లో ప్రథమ బహుమతిని దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన ఎలకంటి కుమారస్వామి పొందారు. ద్వితీయ బహుమతి నర్సంపేటకు చెందిన గుర్లపెల్లి చిన్న, తృతీయ బహుమతి మల్లాడి రవీందర్‌రెడ్డి గెలుపొందారు. ఆవు ప్రథమ బహుమతి పొగళ్ల బూపాల్‌రెడ్డి, ద్వితీయ గుర్లపెల్లి చిన్న,తృతీయ జన్ను సాంబయ్య, దూడ ప్రథమ బహుమతి నాడెం చిన్న వీరన్న, ద్వితీయ చింతల నరేందర్, తృతీయ కేసరి మణి, గేదె ప్రథమ కొట్టె వెంకటరత్నం, ద్వితీయ తక్కళ్లపల్లి రవీందర్, తృతీయ వీర చేరాలు, గొర్రెపోతు ప్రథమ జంపంగి రాజేశ్వర్, ద్వితీయ జంపంగి కుమార్, తృతీయ ఎగ్గె స్వామి, కుక్క లావణ్యరెడ్డి, ద్వితీయ రాజు, తృతీయ కదారి ప్రణయ్, కోడిపుంజు ప్రథమ కృష్ణంరాజు, ద్వితీయ నాడెం సంతోష్, తృతీయ అంబాల శ్రీకాంత్, దున్నపోతు నాగుర్లపల్లి గ్రామానికి చెందిన సాదుల ముత్తిలింగంలు గెలుపొందగా వీరికి ఎంపి, ఎమ్మెల్యేలు బహుమతులు ప్రధానం చేశారు.

## నర్సంపేట వార్త

## పశుగ్రాసం కోసం ఆర్థిక సహాయం

నల్లబెల్లి, జనవరి 14, నల్లబెల్లి



మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు గంగిశెట్టి మల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు పశుగ్రాసం (మేత) కోసం గంగిరెద్దుల వాళ్లకు బుధవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తండ్రి అయినటువంటి గంగిశెట్టి మల్లయ్య జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గంగిరెద్దుల వాళ్లకు పశుగ్రాసం కోసం తోచినంత ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని వారు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన మాజీ జెడ్పిటిసి

నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త



నర్సంపేట మండల మాజీ జెడ్పిటిసి అజ్మీర పద్మ మేఘ నాయక్,మాదన్నపేట మాజీ ఎంపిటిసి ఉడుగుల రాంబాబు,నాగుర్లపల్లె మాజీ సర్పంచ్ గంగిడి తిరుపతిరెడ్డి, కొత్తకొండ రాజు,మాదన్నపేట మున్నూరు కాపు పెద్దమనిషి బొల్లోని రజీరు,హర్య నాయక్ తండ మాజీ ఉపసర్పంచ్ బానోతు సమ్మయ్య,బానోత్ ప్రేమ్ సింగ్,యూత్ నాయకులు వీరబోయిన మహర్షి పుట్ట రాజశేఖర్ ఆకుల శేఖర్,ఆకుతోట కుమార్,బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.నేడు పట్టణంలోని 1నుండి 9 వార్డులలో ఇటీవల రూ.4 కోట్ల 50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీ పోరిక బలరాం నాయక్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల పట్టణాభివృద్ధికి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రూ.80 కోట్లు మంజూరు చేసిందని,ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.నర్సంపేట పట్టణంలో ప్రతీ కాలనీలో సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేస్తామని అన్నారు.వచ్చే వర్షాకాలం కంటే ముందుగానే ఈ పనులన్నీ కూడా పూర్తి అవుతాయని అన్నారు.సీసీ రోడ్లు,డ్రైనేజీ లే కాకుండా పార్క్ లు,జంక్షన్స్ అభివృద్ధి పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కార్యకర్తలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడిని ఆశీర్వదించిన ఎంపీ, ఎమ్మెల్యే

నల్లబెల్లి, జనవరి 14, ప్రభాతవార్త



బుధవారం మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన బై కానీ సుప్రజా సుమన్ దంపతుల కుమారుడు ఆర్యన్ మొదటి పుట్టినరోజు వేడుకలలో మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ తో పాటు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని ఆ బాలుడిని ఆశీర్వదించారు. మీరు వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త



మండలంలోని చెరువు కొమ్ము తండ గ్రామపంచాయతీ పరిధిలోని వ్యాంకుదోత్ తండ లో బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం అందించారు. తండాకు చెందిన భుక్య కమల ఇటీవల అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు కాగా ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 23, వేలు మంజూరు అయ్యాయి. అట్టి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు సర్పంచ్ మహబుబ్ సింగ్ రాథోడ్ అందించారు. అందుకు గాను కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు భుక్య రవిందర్ నాయక్, వార్డు సభ్యులు రవి, గ్రామస్తులు మల్లేష్, బాలాజి ,జయబాబు, ఈర్య తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చెన్నారావుపేట, జనవరి 14, ప్రభాతవార్త



తనపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ మండలంలోని బాపునగర్ గ్రామానికి చెందిన గుగులోతు రెడ్యా బుధవారం చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి భూమి విషయంలో ఇదే గ్రామానికి చెందిన రామచంద్రు, రవి, ద్వాలి, రాజు, ప్రభుదాస్, కోటలు తనపై గొడవకు వచ్చారన్నారు. ఈ క్రమంలో వారు తనపై దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయన్నారు. కాగా ఈవిషయంపై స్థానిక పోలీసులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## నన్ను చూడు నా అందం చూడు


నల్లబెల్లి, జనవరి 14, ప్రభాతవార్త

ఓ వానరము (కోతి)నన్ను చూడు నా అందం చూడు అనే చందాగా ద్విచక్ర వాహనంపై కాలు మీద కాలు వేసుకుని కూర్చుండి ఆ వాహనం అద్దంలో తన అందాన్ని చూసుకుంటూ ప్రభాతవార్త కెమెరాకు చిక్కింది. ఆ వానరం (కోతి)తన రాజసం,ఠీవీ, కలియచూస్తూ కనిపించింది. ఈ సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.



# మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధే లక్ష్యం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



భూపాలపల్లి, జనవరి 14, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపాలిటీ ల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రోడ్ల విస్తరణ, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యాలు, కమ్యూనిటీ హాల్స్ తదితర పనులు ఈ అభివృద్ధి కార్యక్రమాలలో భాగమని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నిర్లక్ష్యానికి గురైన భూపాలపల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా అధికారులకు సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రజలు కూడా సహకరించి అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా పుల్లూరి రామయ్య పల్లిలో జరిగిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, బహుమతులను అందజేశారు.




## పిడిసిల్లలో మండల స్థాయి కబడ్డీ పోటీలు

మొగుళ్లపల్లి, జనవరి14: ప్రభాత వార్త:



పిడిసిల్ల గ్రామంలో మాజీ సర్పంచి కీర్తి శేషులు నైనకంటి రంగారెడ్డి జ్ఞాపకార్థం మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ను ఈ నెల 16, 17 తేదీలలో (శుక్ర వారం, శనివారం) పిడిసిల్ల ప్రభుత్వ పాఠశాల మైదానంలో నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు వివరాల కోసం 990843 7614 నంబర్ను సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నైనకంటి ప్రభాకర్ రెడ్డి కోరారు.

## రేణుక ఎల్లమ్మ గుడికి గుడి గంటల బహుకరణ

**సర్పంచ్ కి ఘన సన్మానం**

చిట్యాల, జనవరి 14 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ గుడికి స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య, వార్డు సభ్యుడు తౌటం నవీన్ లు గుడి గంటలను బహుకరించి, తమ భక్తి భావాన్ని వ్యక్తం చేశారు. రేణుక ఎల్లమ్మ ఆలయంలో గుడి గంటలు కావాలని గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య, వార్డు సభ్యులు తౌటం నవీన్ లు గుడిగంటలు అందజేసి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి గంటలు అందించిన సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యుడు నవీన్ లను గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు గుర్రపు రాజు, పెరుమాండ్ల రవీందర్, గాజర్ల మల్లేష్, కట్టగాని రామ్ చందర్, నవీన్, బుర్ర శ్రీనివాస్, కృష్ణ, మొండయ్య, శ్రీపతి సమ్మయ్య, మండ దర్శనం, గాజర్ల సమ్మయ్య, బుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత గీత కార్మికుడు గట్టయ్యకు రూ.లక్ష ఆర్థిక సహాయం

చిట్యాల, జనవరి 14 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు గుర్రపు గట్టయ్య కు గీతా కార్మిక సంఘం అండగా నిలిచింది. తాటిచెట్టు మీద నుండి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో తీవ్ర గాయాల బారిన పడిన గట్టయ్య మంచానికి పరిమితమయ్యాడు. దీనస్థితిలో ఉన్న గట్టయ్య పరిస్థితిని ఆకలింపు చేసుకున్న గౌడ సంఘం నాయకులు ఆర్థిక సహాయం చేసి గట్టయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, డైరెక్టర్లు అనుకున్నదే తడవుగా అతని కుటుంబాన్ని, గట్టయ్యకు సంఘం తరపున ఆదుకోవాలని తీర్మానం చేశారు. ఈ మేరకు బుధవారం గీతా కార్మికుడు గట్టయ్యని పరామర్శించి, ఓదార్చారు. అనంతరం రూ లక్ష నగదును ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. తన పరిస్థితిని, కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకొని తనకు ఆర్థిక సహాయం అందించిన గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, డైరెక్టర్లకు, కుల సంఘం సభ్యులకు గట్టయ్య కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల రాజు, డైరెక్టర్లు రాజు, బుర్ర రాజు, నరేష్ గౌడ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు

మొగుళ్లపల్లి, జనవరి14: ప్రభాత వార్త::



మండలంలోని పోతుగల్లు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గోమోర్ ఆధ్వర్యంలో దేవాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి అధ్యక్షతన ముగ్గుల పోటీలను బుధవారం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని మొదటి బహుమతి బుర్ర మోనిక, రెండవ బహుమతి రేణుకుంట్ల నవ్య, మూడవ బహుమతి రేణుకుంట్ల శ్రీవాణిలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# అంప సెయ్యపై గీతా కార్మికుడు గట్టయ్య

**ప్రమాదంలో విరిగిన వెన్నుముక**

**దీనస్థితిలో గట్టయ్య కుటుంబం**

**ప్రభుత్వ సహాయం కోసం**

**ఆరేళ్లుగా ఎదురుచూపు**

**ఎక్సైజ్ శాఖ అధికారుల అలసత్వం**

**అందని ఆర్థిక సహాయం.**

చిట్యాల, జనవరి 14 ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు గుర్రపు గట్టయ్య ప్రమాదంలో వెన్నుముక విరిగి గత ఆరేళ్లుగా అంప చెయ్యపై కాలం వెళ్లదీస్తూ బిక్కుబిక్కుమంటూ కాలం ఎల్లదీస్తున్నాడు. గీత వృత్తిని నమ్ముకుని కుటుంబాన్ని పోషించుకుంటున్న నేపథ్యంలో జరిగిన తాటి చెట్టు ప్రమాదంలో గాయాల పాలై, గట్టయ్య వెన్నుముకను కోల్పోయారు. గత ఆరేళ్లుగా కుటుంబం గడవక అప్పన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నాడు. అచేతన స్థితిలో ఉన్న గట్టయ్య ఎలాంటి కదలికలు లేకుండా జీవచ్ఛవంలా జీవనం సాగిస్తున్నాడు. ఇంటికి పెద్ద ఆయన గట్టయ్య ఆ చేతన స్థితికి చేరుకోవడంతో కుటుంబ భారం అంతా అతని భార్యపై పడింది. గట్టయ్య వెన్నుముక భవిష్యత్తులో కూడా నయం కాకపోవచ్చునని వైద్యులు చెబుతున్నారు. వీటి పర్యవసానంగా రెండు కాళ్లు పూర్తిగా చచ్చిపడ్డాయి. గట్టయ్యకు రూ ఐదు లక్షల ఆర్థిక సహాయం మంజూరైనట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు సమాచారం ఇచ్చి, ఆరేళ్లు గడుస్తున్నప్పటికీ అందించకపోవడం విమర్శలకు తావిస్తుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు గుర్రపు గట్టయ్య (గణేష్) గీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. గట్టయ్యకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఇలాంటి స్థిర చర ఆస్తులు ఏ లాంటివి లేవు. కుటుంబ భారం అంతా గట్టయ్య పైనే ఆధారపడి ఉంది. ఈ నేపథ్యంలో మార్చి 13 2023 రోజున గట్టయ్య తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో గట్టయ్య వెన్నుముకతో పాటు డిస్క్ కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారణ చేశారు. అప్పులు తెచ్చి ప్రైవేటు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందినప్పటికీ ఏ లాంటి మార్పు రాలేదు. గత ఆరేళ్లుగా గట్టయ్య మరింత అప్పుల్లోకి ఊరుకుపోయి అంపశయ్యపై అచేతన స్థితిలో కి వెళ్లి కడు దయనీయమైన జీవితాన్ని అనుభవిస్తున్నాడు. కుటుంబ సభ్యుల భారం మోసే ఇంటి పెద్ద అచేతన స్థితిలోకి చేరుకోవడంతో మానసికంగా పూర్తిగా కుంగిపోతూ వచ్చాడు. కుమార్తె పెళ్లి ఈడు రావడంతో మానసికంగా మరింత భారం పడింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ గట్టయ్య కుటుంబానికి ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ అధికారులు అతని కుటుంబానికి అండాల్సిన ఆర్థిక సహాయం సొమ్ము మంజూరి అయినట్లు మూడేళ్ల క్రితం చెప్పినట్లుగా గౌడ సంఘం నాయకులు చెబుతున్నారు. గట్టయ్య ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం గత ఆరేళ్లుగా కళ్లల్లో వత్తులు వేసుకొని ఎదురుచూస్తూన్నా ఇలాంటి ఆర్థిక సహాయాన్ని అధికారులు అందించలేకపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత జిల్లా అధికారులు స్పందించి గీతా కార్మికుడు గట్టయ్యకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని అందించి, అతని కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు, డైరెక్టర్లు, సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## గిద్ద ముత్తారంలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

**విజేతలకు నగదు బహుమతుల అందజేత**

చిట్యాల, జనవరి 14 ప్రభాతవార్త:

మండలంలోని గిద్ద ముత్తారం గ్రామంలో భోగి, సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్ ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలను బుధవారం నిర్వహించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో హాజరై ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆద్యాంతం ఆకట్టుకున్నాయి. ఆవరణ అంతా రంగుల మయమై చూపరులను ఆకట్టుకుంది. ముగ్గుల పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన వద్దే స్రవంతికి రూ 2016, ద్వితీయ స్థానంలో నిలిచిన కంది పల్లవి కి రూ 1516, తృతీయ స్థానంలో నిలిచిన సముద్రాల శ్రావ్యకు రూ 1016 ల నగదును సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్ చేతులమీదుగా అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు అన్నోలోషన్ బహుమతులు అందజేయడం జరిగిందని సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్ తెలిపారు. ఉప సర్పంచ్ సమ్మయ్య, మాజీ జెడ్పిటిసి ఒరం సమ్మయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు తరలి రండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి14, ప్రభాత వార్త: సిపిఐ 100 ఏండ్ల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జనవరి 18న వేలాదిగా ఖమ్మం పట్టణానికి కదలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి పిలుపునిచ్చారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి వర్గ సమావేశం సిపిఐ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు నర్రా శ్రావణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శతాబ్ది సభ




జయప్రదానికై మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జనవరి 16న కళా ప్రదర్శన, 17న వార్డుల్లో ప్రచార బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యంగా జనవరి 18న ఖమ్మం పట్టణ కేంద్రంలో జరిగే సిపిఐ శతాబ్ది సభను జయప్రదం చేయాలని ఈ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీ డి రాజా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ రాష్ట్ర నేతలతో పాటు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని ఈ సందర్భంగా పట్టణ కేంద్రం నుండి వాహనాల్లో వేలాదిగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## నాన్న జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీ సిబ్బందికి సంక్రాంతి కానుకలు

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 14.



బయ్యారం మండల సిపిఎం సీనియర్ నాయకులు కత్తి సత్యం జ్ఞాపకార్థం వారి కుమారుడు ఐదవ వార్డు సభ్యుడు కత్తి రమేష్ రాజా బయ్యారం గ్రామపంచాయతీ పారిశుధ్యకార్మికులకు,సిబ్బందికి సంక్రాంతి పండుగ సందర్భంగా కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు సభ్యులు వార్డు సభ్యులు వల్లాల కల్పన,సిపిఎం నాయకులు అంగిరేకుల నాగేశ్వరరావు,వల్లాల వెంకన్న నలమాస సతీష్,బసవ వెంకటేశ్వర్లు, కత్తి సూర్యనారాయణ,మొరంపల్లి రాంబాబు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఆరుగురి పై కేసు నమోదు

గార్ల, జనవరి14 ప్రభాతవార్త: పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో మంగళవారం సాయంత్రం పోలీసులు దాడులు నిర్వహించి 6 గురు వ్యక్తును అదుపులో కి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.సాయికుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలం లోని పినిరెడ్డిగూడెం సమీపంలోని కొండలమ్మ చెరువు దగ్గర పేకాట ఆడుతున్నారనే సమాచారం తో పోలీసులు దాడులు నిర్వహించి గార్ల కు చెందిన కుంట సతీష్, కుంట రాములు, పిడమర్తి నిఖిల్, కుంట రవీందర్, మేడబోయిన అచ్చయ్య, శేరిపురం కు చెందిన జిగట రమణ లను అదుపులో కి తీసుకొని వారి వద్ద నుండి 5 మోటార్ బైకులు, ఐదు మొబైల్ ఫోన్లు, 2,740 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## మున్నేరు, పాలేరు లింకు కెనాల్ జివో,98ను రద్దు చేయాలి

### కళ్లకు నల్ల రిబ్బన్ కట్టుకొని నల్లజెండాలతో నిరసన ప్రదర్శన, ధర్నా

గార్ల, జనవరి14, ప్రభాతవార్త: మున్నేరు నీటిని లింకు కెనాల్ ద్వారా పాలేరుకు అందించాలని తలపెట్టిన నిర్ణయాలను విరమించుకోవాలని, 98జీఓను రద్దు చేయాలని జలసాధన కమిటి మండల కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక నెహ్రూ సెంటర్ లో మున్నేరు జలసాధన సమితి గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో కండ్లకు నల్ల రిబ్బనులు కట్టుకొని జెండాలతో నిరసన ప్రదర్శన చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 98జీఓతో గార్ల మండల ప్రజలకు రైతులకు సాగు, తాగునీరు లేక ఎడారిగా మారనుందని, జీవో98ను రద్దు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మంజూరైన పాత మున్నేరు ప్రాజెక్టును వెంటనే నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 50 యేండ్లుగా మున్నేరు ప్రాజెక్టు, నిర్మాణం చేసి ఐదు మండలాలలోని సుమారు 35000 ఎకరాలకు ఉపయోగపడే ప్రాజెక్టును నిర్మించి సాగు, తాగునీరు అందించి ఏజెన్సీ ప్రజలను ఆదుకోవాలని అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తుండగా, కావాలనే ప్రస్తుత పాలకులు వారి నియోజకవర్గాలలో గార్ల నుండి మున్నేరు నీరు కావాలనే సీతారామ ప్రాజెక్టులో కలిపి పాలేరు, సత్తుపల్లి, ఏరియాకు నీళ్ల తీసుకు వెళ్లాలనే కుట్రలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు బలరాం నాయక్, కోరం కనకయ్య,లు గార్ల మండల ప్రజలకు సాగు,తాగునీరు పరిష్కారం కొరకు కృషి చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మున్నేరు జలసాధన కమిటీ నాయకులు లాయర్ విశ్వ, కందునూరి శ్రీనివాస్, శక్ర నాయక్, జడ సత్యనారాయణ, పానుగంటి రాధాకృష్ణ, అజ్మీర వెంకన్న, కట్టబోయిన శ్రీనివాస్, ఈశ్వర్ లింగం, ఇర్రి రవి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## అంతిమయాత్రలో పాడె పట్టిన మాజీ ఎంపీపీ

బయ్యారం,ప్రభాతవార్త,జనవరి 14,



బయ్యారం మండల కేంద్రంలో రత్తాలపు గోపమ్మ (98) మంగళవారం రాత్రి వయోభారంతో మృతి చెందారు. భోగి పండుగ రోజున కడసారి వీడ్కోలు పలికేందుకు బయ్యారం మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని మృతురాలి పాడెమోసి గొప్ప మనసుని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండూరి రవి కుమార్,కార్తీక్,సతీష్, నారాయణ, రాము, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణం

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 14.



శ్రీ రంగనాథ గోవింద గోవింద.. గోదా రంగనాథ గోవింద గోవింద..అంటూ భక్తుల నామస్మరణలతో గోదారంగనాథుని కల్యాణం బుధవారం నయనానందకరంగా సాగింది. బయ్యారం కోదండ రామాలయంలో భోగి పండగను పురస్కరించుకుని గోదారంగనాథుని కల్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. నెలరోజుల పాటు ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గోదాదేవి అందించిన తిరుప్పావైని పఠనం చేస్తూ చివరి రోజైన భోగి పండగ రోజున అమ్మవారు స్వామిని వివాహం ఉదయం 10 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు ఘనంగా నిర్వహించారు. పాడిపంటలతో చల్లగా ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకుంటూ అమ్మవారి కల్యాణాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గాదె కృష్ణారెడ్డి, సెక్రటరీ కొల్ల వెంకటేశ్వరరావు, ఆలయ ఇన్చార్జి పెద్దినేని వెంకటేశ్వరరావు, వైయస్ రెడ్డి,గరిపెల్లి శ్రీనివాస్, పునులూరి మాధవరావు,వేంశెట్టి కోటేశ్వరరావు, చల్లగుండ్ల వెంకటనారాయణ, చల్లగుండ్ల ఉప్పలయ్య, ఇస్లావత్ నరేష్, దూదిపాల రాజేషు,యార్లగడ్డ హనుమంతు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సింగారం 2 కాలనీలో ముగ్గుల పోటీలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్తపేట సర్పంచ్

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 14.



బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలోని సింగారం 2 కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కొత్తపేట గ్రామపంచాయతీ సర్పంచ్ భుక్యా ప్రవీణ్ నాయక్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. వారితో పుల్లూరు బాలరాజు, మాతంగి ఉపేందర్, ప్రశాంత్,యాకుబ్,బాలకృష్ణ, పుల్లయ్య,పాటు గ్రామ పెద్దలు వార్డు సభ్యులు,మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## బయ్యారంలో భోగి సందడి

### వీధుల్లో భోగి మంటలు,రంగవల్లులు

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 14



బయ్యారం మండలంలో భోగి పండుగ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు..వీధుల్లో భోగి మంటలు, రంగవల్లులు పల్లెల్లో పొంగల్ సందడి నెలకొన్నది. భోగి పండుగ మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు,పెద్దలు ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేశారు. ఆడపడుచులు అందమైన ముగ్గులతో ఇంటి వాకిళ్లను అలంకరించారు. పోటీపడి మరీ రథం ముగ్గులు వేశారు. వాటిలో గొబ్బెమ్మలను పెట్టారు. పిల్లలకు రేగిపండ్లతో స్నానాలు చేయించారు. మరోవైపు ఉదయాన్నే భక్తులు ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హరిదాసులతోపాటు అలంకరించిన డూడూ బసవన్నలు ఇంటింటికీ వెళ్లాయి. రావమ్మా మహాలక్ష్మీ ఱ..రావమ్మా..అంటూ హరిదాసుల సంకీర్తనలు, పిల్లాపాపలు సల్లంగుండాలని డూడూ బసవన్నలు దీవించాయి. భోగి మంటల చుట్టూ నృత్యాలు చేస్తూ పలు కుటుంబాలు సందడి చేశాయి.

## వార్త పాఠకులకు క్యాలెండర్ పంపిణీ

బయ్యారం,ప్రభాతవార్త,జనవరి 14,



బయ్యారం మండలంలో వార్త పాఠకులకు 2026 వార్త క్యాలెండరును బుధవారం బయ్యారం మండల వార్త దినపత్రిక రిపోర్టర్ సంకపల్లి సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో జగ్గుతండా గ్రామంలోని గుంజా వీరస్వామి, శివలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త దినపత్రికలో మండలంలో జరిగే అన్ని వార్తలను కవర్ చేస్తూ రాజకీయ నాయకుల,ప్రజల,అధికారుల మన్ననలను పొందుతుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మక్కల దుర్గారావు,మక్కల హేమంత్, బండారి నాగరాజు,గుంజ రమేష్,దెరంగుల సమ్మయ్య,గుంజ ఉపేందర్,బత్తుల దుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భోగి సంబరాలు

నర్సంపేట జనవరి 13 ప్రభాతవార్త

మండలంలో భోగి సంబరాలను అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు భోగి సందర్భంగా గంగిరెద్దుల ఆటపాటలు ముగ్గుల పోటీలతో మండల అన్ని గ్రామాల ప్రజలు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# యువత క్రీడలలో రాణించాలి ఇనుగుర్తి ఎస్సై గంగారపు కరుణాకర్

ఇనుగుర్తి, జనవరి 14, ప్రభాతవార్త:

యువత నేటి రోజుల్లో క్రీడలపై మక్కువ చూపి, శారీరక దారుడ్యాన్ని అలవరుచుకోవాలని, ప్రస్తుత జనరేషన్ లో చెడు వ్యసనాలకు దూరంగా



ఉండి క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని, క్రీడలతోనే మానసికోల్లాసం పెరుగుతుందని ఇనుగుర్తి ఎస్సై గంగారపు కరుణాకర్ అన్నారు. ఈ క్రమంలో బుధవారం నాడు ఇనుగుర్తి మండలం లోని మీట్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని మర్రికుంట తండాలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సేవాలాల్ మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలకు ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై యువతను ఉద్దేశించి మాట్లాడుతూ... యువకులు వ్యసనాలకు బానిస కాకుండా చదువు మరియు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. అనంతరం ఎస్సైని యువకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భూక్యా రాములు, మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రవినాయక్, భూక్యా ప్రభాకర్, రాజు, శ్రీను, రమేష్, బిక్షపతి, శ్రీను పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ట్రాలీ యూనియన్ నూతన కమిటీ

## ఎన్ని అధ్యక్ష, కార్యదర్శులుగా గా మల్లెపాక రమేష్, జక్కుల రాజు

ఇనుగుర్తి జనవరి 14, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఉమ్మడి ఇనుగుర్తిలో ఉన్న అన్ని గ్రామాలకు సంబందించిన ట్రాలీ గూడ్స్ వెహికల్స్ ఓనర్స్ అందరూ బుధవారం నాడు స్థానిక వద్దిరాజు నారాయణ మెమోరియల్ పార్క్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ట్రాలీ యజమానులంతా కలిసి శ్రీ లక్ష్మి ౖ నరసింహ స్వామి ట్రాలీ యూనియన్ పేరుతో నూతన సంఘాన్ని ఏర్పరచుకొని కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మల్లెపాక రమేష్, ఉపాధ్యక్షునిగా ఎండి అమీర్, ప్రధాన కార్యదర్శిగా జక్కుల రాజు, కోశాధికారిగా ఎం.డి అమీర్, కమిటీ గౌరవ అధ్యక్షులుగా మలిశెట్టి రవి, గౌరవ సలహాదారులుగా సదానందం, కోమాకుల రాజు, మూడు వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గ నాయకులు మాట్లాడుతూ.. నూతన కమిటీలో తమపై నమ్మకంతో వారికిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంఘ బలోపేతం కోసం, ట్రాలీ యజమానుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పప్పుల వెంకన్న (టీచర్), అశోక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# జీపీ కార్మికుడికి ఆర్థిక సహాయం అందజేత

ఇనుగుర్తి, జనవరి 14, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయితీ సిబ్బందియైన



పుర్రం బిక్షం ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై నష్టపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఇనుగుర్తి మాజీ సర్పంచ్ గుజ్జునూరి బొందయ్య కుమారుడు గుజ్జునూరి వెంకన్న బుధవారం నాడు అగ్నికి ఆహుతైన ఇంటిని పరిశీలించి, ఘటనకు సంబందించిన వివరాలు తెలుసుకుని కిరాణా సరుకులు తెచ్చుకోవడానికి వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అనంతరం భిక్షం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇనుగుర్తి జీపీకి "వైకుంఠరథం" వితరప్రజల సౌకర్యార్థం అందించిన వద్దిరాజు కిషన్, బ్రదర్స్

ఇనుగుర్తి, జనవరి 14, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండల కేంద్రం లోని ఇనుగుర్తి మేజర్ గ్రామ పంచాయతీ కి గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్, ఎంపీ రవిచంద్ర బ్రదర్స్ వారి దివంగత తల్లితండ్రులైన వద్దిరాజు నారాయణ, వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం "వైకుంఠ రథం" వితరణ చేశారు. ఈ సందర్భంగా.. బుధవారం నాడు స్థానిక ఎస్ఐ కరుణాకర్ రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఇనుగుర్తి సర్పంచ్ తమ్ముడపెల్లి కుమార్ మరియు గ్రామ



పంచాయతీ పాలకవర్గానికి అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లవేళలా ముందుంటామని, వైకుంఠ రథం, అంబులెన్సు, ఆసుపత్రి సిబ్బంది కోసం ఉపయోగపడేలా స్వంత ఖర్చులతో రేకుల షెడ్ ఏర్పాటు చేస్తామన్నారు. అనతరం సర్పంచ్ తమ్ముడపల్లి కుమార్ మాట్లాడుతూ.. ఇనుగుర్తి కి స్మశాన వాటికలు చాలా దూరం తో ఉండటం వలన స్వర్గీయులైన వారి కోసం వైకుంఠ రథం ను ఉపయోగించుకోవాలని ప్రజలను కోరుతూ, గ్రామ పంచాయతీ కి వైకుంఠ రథాన్ని అందజేసినందుకు గాను గ్రామ పాలకమండలి తరుపున సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, కేసముద్రం ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, వార్డు సభ్యులు దేవులపల్లి వెంకన్న, బూర ఇస్తారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య, బీఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు బేతమళ్ళ చంద్రయ్య, పరుపాటి రవీందర్ రెడ్డి, పప్పుల వెంకన్న, యువజన నాయకులు కొమ్మినేని సందీప్, బండి సత్యం, ఎం డి జలీల్, గట్టిగొర్ల వెంకన్న, గట్టిగొర్ల సందీప్, సుంకరి శివ, కందునూరి శ్రీను, సత్తూరి రమేష్, నాగెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ప్రజా సమస్యలను వెలికి తీయాలి

## ఎస్సై చిర్ర రమేష్ బాబు

నెల్లికుదురు,జనవరి 14,ప్రభాత వార్త

మీడియా ప్రజా సమస్యలను వెలికి తీయాలని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మానుకోట టైమ్స్ న్యూస్ ఛానల్ డిజిటల్ మీడియా నూతన సంవత్సర క్యాలెండర్ ను న్యూస్ ఛానల్ అధినేత బొడ్డు అశోక్, ప్రముఖ వ్యాపారవేత్త వేముల బాబ్జి తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మీడియా పనిచేయాలని అభిలాక్షి ంచారు.మానుకోట టైమ్స్ న్యూస్ ఛానల్ చేస్తున్న ప్రయత్నాన్ని ఎస్ఐ అభినందించారు.ఈకార్యక్రమంలో తొర్రూర్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్,నెల్లికుదురు మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొల్లపల్లి విజయ్ బాబు గౌడ్,సీనియర్ జర్నలిస్టులు మద్ది వెంకటేశ్వర్లు,సింగారపు నాగేంద్ర ప్రసాద్,జిల్లా కెమెరా పర్సన్ చదల యకాంతం, జర్నలిస్ట్ గొల్లపల్లి సురేష్,స్థానికులు ఆకుతోట సతీష్,కుర్యావుల కృష్ణయ్య, వరిపల్లి రాజశేఖర్,ఇమ్రాన్ ఖాన్,పుల్లయ్య,గార అనిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# అన్నం పర బ్రహ్మస్వరూపం : ఎమ్మెల్యే డా.మురళీనాయక్

## నైనాల శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ అన్నధానం

నెల్లికుదురు,జనవరి 14, ప్రభాతవార్త

అన్నం పరబ్రహ్మ స్వరూపంగా బావిస్తామని,దేవుని సన్నిధికి వచ్చిన భక్తులు అన్నం అందించి ఆకలితీర్చడం గొప్ప విషయమని,దేవుని సన్నిధిలో అన్నధాన కార్యక్రమం చేపట్టిన నైనాల శ్రీవెంకటేశ్వర సేవా సమితి నిర్వాహకులు ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్‌గౌడ్,ఓర్సు సమ్మలయ్యను అభినందిస్తామని స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు.బుధవారం మండలంలోని నైనాల గ్రామంలో దేవుని గుట్టవద్ద అంగరంగవైభోవంగా నిర్వహిస్తున్న శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ కార్యక్రమంలో బాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన గుట్టపైకి మెట్ల నిర్మాణ,వసతులను పరిశీలించి,స్దానిక సర్పంచ్ యాసం సంద్యరమేష్‌తోపాటు వివిధ గ్రామాల నూతన సర్పంచ్‌లు,స్దానిక నాయకులతో కలిసి మెట్ల మార్గంద్వార గుట్టపైన ఉన్న స్వామివారికి దర్శించుకున్నారు.అనంతరం ట్రస్టు ఆధ్వర్యంలో గుట్ట కింద భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నధాన కార్యక్రమంను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు సత్యపాల్‌రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,నాయకులు యాకసాయిలు,శ్రీపాల్‌రెడ్డి,నైనాల గ్రామశాఖ కాంగ్రేస్ అధ్యక్షులు యాసం యాకన్నలతోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు గుగులోతు అశోక్,బాలకృష్ణ నాయకులు ఇట్టి దేవేందర్‌రెడ్డి,ఆకుతోట సతీష్,మద్ది రాజేష్,వెన్నం క్రాంతి కుమార్,సలుగు హన్మంతు,చిర్ర శ్రీనివాస్,దండంపల్లి వెంకటసాయిలు,గుగులోతు మదు,కత్తుల యాకన్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.







# కన్నుల పండుగగా గోదారంగనాథ కళ్యాణం

*గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త*

సంక్రాంతి సంబురాల్లో భాగంగా బుధవారం జరుపుకున్న భోగి వేడుకల సందర్భంగా గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో గోదాదేవి, రంగనాథ కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. పవిత్ర ధనుర్మాసారంభం నుండి మార్గళి పేరుతో గోదాదేవి (ఆండాళు) రచించిన తిరుప్పాయి పాశురాలు ప్రతినిత్యం పఠిస్తూ కొనసాగించే ధనుర్మాసవ్రతం ముగింపు సందర్భంగా గోదాదేవి కళ్యాణం నిర్వహిస్తారు. ఈ ధనుర్మాసం



ఆధ్యంతం వైష్ణవాలయాలు ఆధ్యాత్మికశోభతో విలసిల్లుతాయి. ఇదే క్రమంలో గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో కూడా ప్రతి సంవత్సరం సంక్రాంతి వేడుకల్లో భాగంగా భోగి రోజు అమ్మవారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ వేడుకను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి కళ్యాణోత్సవం తంతును ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి సత్ర నిర్మాణదాత మాదవపెద్ది వెంకట్‌రెడ్డి దంపతులతో పాటు తమటం వెంకటరామకృష్ణ, శిరీష దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారికి తలంబ్రాల బియ్యం, నూతన వస్త్రాలు సమర్పించారు. కళ్యాణోత్సవానికి ప్రాతినిధ్యం వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తుల గోవిందనామస్మరణ మధ్య గోదారంగనాధుల కళ్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు వేణుగోపాలచార్యులు ఘనంగా నిర్వహించారు. మహిళాభక్తులు మంగళహారతులు పట్టి భక్తి పాటలు నివేదించారు. అనంతరం తీర్థప్రసాదవితరణ చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రతినిధులతో పాటు పలువురు పట్టణవాసులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని మదనాపురం గ్రామంలో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా గోదా కళ్యాణాన్ని ఆలయ వ్యవస్థాపకులు లింగాల సుధీర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# వట్టెవాగు జాతరలో గుడి మెలుగుడు వేడుక

## జాతర ప్రాంగణంల జంపన్న గద్దె పునఃప్రతిష్ట

## వనదేవతలను దర్శించుకున్న ఎంపి బలరాం

*గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త*

మండలంలోని వట్టెవాగు సమ్మక్క, సారాలమ్మ జాతర ప్రాంగణంలో బుధవారం గుడిమెలుగుడు పండుగ నిర్వహించారు. ఈనెల 28 నుండి వనదేవతల మహాజాతర ప్రారంభం కానుండగా దీనికి ప్రారంభ సూచకంగా ఈ గుడి మెలుగుడు వేడుకను నిర్వహించారు. జాతర సందర్భంగా తల్లులను గద్దెలకు తరలించే ముందు వనాన్ని తెచ్చి భధ్రపరచి పూజించేందుకు ఏర్పాటు చేసిన గుడిపై ఆదివాసీ సాంప్రదాయరీతిలో వట్టెగడ్డిని గుట్టల నుండి పూజారులు, వడ్డెలు తరలించి కప్పడమే గుడిమెలుగుడు పండుగ. దీనికొరకు బుధవారం ముహూర్తం నిర్ణయించిన జాతర కమిటీ, పూజారుల కమిటీ ఆ వేడుకను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గతంలో జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జంపన్న గద్దె





అనుకూలంగా లేదని అదే ప్రాంగణంలో మరో చోట బుధవారం పునఃప్రతిష్టించారు. ఇదిలా ఉండగా మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్ బుధవారం వట్టెవాగు జాతర ప్రాంగణాన్ని సందర్శించారు. తల్లుల గద్దెలను దర్శించుకొని వనదేవతలకు మొక్కుకుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కారం లక్ష్మయ్య, పూజారుల కమిటీ అధ్యక్షుడు దారం సిద్దు ఆధ్వర్యంలో పూజారులు, వడ్డెలు ఎంపికి ఘనస్వాగతం పలికారు. ఎంపి వెంట కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు మాదవపెద్ది అమరేందర్‌రెడ్డి, సోలం సాగర్‌తో పాటు పలువురు ఉన్నారు.

# మల్లన్న పూజలతో మార్మోగిన దేవునిగుట్ట

## ఘనంగా బ్రమరాంబికాదేవి విగ్రహ ప్రతిష్ట

*గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల అడవుల్లోని దేవునిగుట్టపై సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న మల్లిఖార్జునస్వామి జాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తొలిరోజు వేడుకలో భాగంగా గణపతిపూజ, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. జాతర ప్రారంభం సందర్భంగా మచ్చర్ల గ్రామంలో బుధవారం వేకువజామున్నే శోభాయాత్ర నిర్వహించి జాతర





సామాగ్రితో కూడా గంపలను నెత్తులపై ధరించి యాదవ కుటుంబాల వారు గుట్టమీదికి తరలివెళ్లారు. గుట్టపై గతంలో ఉన్న మల్లిఖార్జునస్వామి ఆలయం పక్కనే బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బుడిగె సతీష్‌గౌడ్ ఆర్థిక సహకారంతో కొత్తగా భ్రమరాంబికాదేవి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టి ఇటివలే భూమిపూజ నిర్వహించారు. కాగా జాతర నిర్వహణ సమయం రావడంతో తొలుత భ్రమరాంబికదేవి విగ్రహ ప్రాణప్రతిష్టకు బుధవారం ముహూర్తం నిర్ణయించి ఆ వేడకను ఘనంగా నిర్వహించారు. అర్చకులు వేదమంత్ర పఠనాల మధ్య అమ్మవారి విగ్రహ ప్రతిష్ట పూర్తి చేయగా ఈ కార్యక్రమంలో దాత బుడిగె సతీష్‌గౌడ్, మానస దంపతులు, నిర్వహణ కమిటీ ప్రతినిధులు ఆవుల రాములు, కాడెబోయిన నర్సయ్య దంపతులు పాల్గొన్నారు. జాతర సాంప్రదాయరీతిలో యదావిధిగా ఒగ్గుకథ పారాయణం చేపట్టారు. జాతర తొలిరోజు పెద్ద సంఖ్యలో భక్తులు గుట్టకు చేరుకొని మల్లన్నను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఇదిలా ఉండగా జాతరలో రెండవ రోజు ఈనెల 15న గుడి వద్ద పట్నాలు వేసి మల్లిఖార్జునస్వామి, మేడలమ్మ, కేతమ్మల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకకు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ హాజరు కానున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కళ్యాణోత్సవానికి భక్తులు పెద్దెత్తున తరలిరావాలని జాతర కమిటీ కోరింది.

# డిసిసి కార్యదర్శికి పితృవియోగం

## సర్పంచ్ కుటుంబంలో విశాదం

*గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త*

గూడూరుకు చెందిన కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి, గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్ వాంకుడోతు సునిత భర్త వాంకుడోతు కొమ్మాలునాయక్ పితృవియోగానికి గురయ్యారు. కొమ్మాలునాయక్ కుటుంబం బుధవారం మేడారం జాతరకు తరలివెళ్లారు. తల్లుల దర్శనం పూర్తి చేసుకొని ఇంటికి బయలుదేరుదామనుకునే సమయంలోనే కొమ్మాలునాయక్ తండ్రి భీమ్లానాయక్ (80) ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆయనను వెంటనే తొలుత ములుగు ఆసుపత్రికి ఆ తర్వాత వరంగల్‌కు వైద్యచికిత్సకై తరలించారు. కాగా అక్కడ ఆయన తుదిశ్వాస విడిచారు. భీమ్లానాయక్ మృతదేహాన్ని అదేరాత్రి వారి స్వగ్రామమైన లైన్‌తండా శివారు వంపుతండాకు తరలించారు. ఈ సంఘటనతో వంపుతండాలో విశాదం అలుముకుంది. కొమ్మాలునాయక్ తండ్రి మృతి పట్ల మండల కాంగ్రెస్‌నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు.




# వేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ఉత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే

*కేసముద్రం, జనవరి 14, ప్రభాతవా*

క్తేసముద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో బుధవారం ధనుర్మాస ఉత్సవం నిర్వహించారు. శ్రీగోదా రంగనాథ స్వాముల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య



మురళి నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ బండారు వెంకన్న, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్,మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, సతీష్, దేవస్థాన ధర్మకర్తలు వోలం రాజేశ్వర్ రావు, కృష్ణమూర్తి, చిదురాల వసంతరావు,తేరాల సమ్మయ్య, అధ్యక్షులు వోలంమురళీ కోశాధికారి కోయగూరి యాకూబ్ రెడ్డి,సెక్రటరీ బచ్చు పరమేశ్వర్ ,బాణాల నాగరాజు శ్రీరాం సంతోష్ పోకల శ్రీనివాస్,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి,తరాల వీరేష్ యాదవ్, కత్తెరసాల శ్రీనివాస్, కాటం రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# గోపాలపురంలో క్రీడా పోటీలు

*కొత్తగూడ, జనవరి 14, ప్రభాత వార్త*

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని గోపాలపురం గ్రామం లో గ్రామ సర్పంచ్ వట్టం శ్రీను బాబు ఉప సర్పంచ్ పిడబోయిన



అశోక్ ఆధ్వర్యంలో గ్రామం లో మహిళలకు ముగ్గులు, తాడు గుంజుడు పోటీలు, యువతకు బాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. సర్పంచ్ వట్టం శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రజలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని అందరూ కలిసి సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ముగ్గుల పోటీలు, ఆటలు పెట్టించి నట్టు చెప్పారు. గ్రామం లో బోగి రోజు ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ని గ్రామస్తులు ఉద్యోగులు అభినందించారు.

# గూడూరులో భోగిమంటల సందడి

*గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త*

సంక్రాంతి పండుగ సంబురాల్లో భాగంగా బుధవారం భోగి వేడుకలను గూడూరులో జరుపుకున్నారు. ఈమేరకు ఆరోజు తెల్లవారుజామున్నే పలు చోట్ల భోగి మంటలు వెలిగించి సందడి చేసారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పలు కుటుంబాల వారు భోగి మంటలు వెలిగించగా నెక్కొండ రోడ్డులోని సింధూర్‌మార్గ్‌లో ఆ ప్రాంత వాసులు భోగి మంలు వెలిగించి సాంప్రదాయ వేడుక నిర్వహించారు.



# సరస్వతి అంత్య పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**మహాదేవపూర్, జనవరి 14, (ప్రభాతవార్త)**

మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి అంత్యపుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.బుధవారం కాళేశ్వరం దేవాలయ ఈఓ కార్యాలయంలో పోలీస్, రెవెన్యూ, దేవాదాయ, ఆర్కిటెక్చర్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి సరస్వతి అంత్యపుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..గత సంవత్సరం నిర్వహించిన సరస్వతి ఆది పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని, అంత్య పుష్కరాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత పుష్కరాలలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.సరస్వతి అంత్యపుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 30.16 కోట్ల నిధులను మంజూరు చేసిందని, ఇందులో రూ. 16 కోట్లతో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు



అంచనాలు తయారుచేసి ప్రతిపాదనలు పంపించాలని, ఫిబ్రవరి మొదటి వారంలోపే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.కాళేశ్వరం మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా శాశ్వత పనులు చేపట్టాలని, పుష్కరాల సమయంలో భక్తుల రాకపోకలు, భద్రత, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కాళేశ్వరానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ..సరస్వతి అంత్యపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణ, వాహనాల పార్కింగ్, భక్తుల భద్రత వంటి అంశాలపై ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని తెలిపారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక రహదారి మార్గాలను పరిశీలిస్తున్నామని, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాహనాల పార్కింగ్ సమస్యలు నివారించేందుకు మల్టీ లెవల్ పార్కింగ్ స్థలాలను గుర్తించామని, ప్రైవేట్ వాహనాల నియంత్రణకు డ్రాప్ గేట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర ధార్మిక సలహాదారు గోవింద హరి మాట్లాడుతూ..సరస్వతి అంత్య పుష్కరాలను ఆది పుష్కరాల మాదిరిగానే అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అంత్యపుష్కరాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న దేవాదాయ శాఖ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.కాళేశ్వరం క్షేత్రానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేలా త్వరలోనే "కాళేశ్వర ఖండం" అనే పుస్తకాన్ని విడుదల చేస్తామని తెలిపారు. పీఠాధిపతులు, హారతి, ఇతర తాత్కాలిక ఏర్పాట్ల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. అంత్యపుష్కరాలకు వచ్చే భక్తులకు గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో అలరించిన పశువుల అందాల పోటీలు

**నర్సంపేట, జనవరి 14, (ప్రభాతవార్త)**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో శాంతి సేవ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అందాల పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి. డివిజన్‌లోని వలు మండలాలకు చెందిన గ్రామాల నుంచి తమ పశు సంపద అయిన గేదె, ఆవు, మేక, గొర్రె, కోడి, పిల్లి, కుక్కలను పోటీలకు సిద్ధం చేసి తీసుకొచ్చారు. రకరకాల





జంతువులను చూసి పలువురు ముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్‌నాయక్ పలు రకాల పశువులను పరిశీలించి యజమానులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు



అందజేశారు.

# ఘనంగా భోగి సంబరాలు

**నర్మెట, జనవరి 14 (ప్రభాతవార్త) :**

నర్మెట మండలంలో బుధవారం భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో భోగిమంటలువేసి ముగ్గుల పోటీలు, గాలిపటాలు, యువత క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఇళ్లముందు వేసిన రంగురంగుల ముగ్గులతో వాడలన్నీ ఇంద్రధనస్సును తలపించాయి. నర్మెట గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచి గోపగోని శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో 123మంది మహిళలు పాల్గొని బహుమతులను అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొమురవెల్లి దేవస్థాన



కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి వేడుకల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయబహుమతితో పాటు కన్సోలేషన్ బహుమతులు విజేతలకు అందజేశారు. ఆయా గ్రామాలలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వార్డుసభ్యులు, కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొని వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొలిపాకస్వామి, వార్డు సభ్యులు తుప్పుడు శ్రావణి, పాతూరు ప్రశాంత్, గొరంతల స్వాతి, పులి రేణుక, మైపాల్ రెడ్డి, గుర్రాల పద్మ, కొల్లిపాక యాదగిరి, బండి నాగరాజు, నిమ్మకంటి బాపురాజు, పొన్నం బాలకృష్ణ, కుకట్ల మమత, యాదలక్ష్మి, మేడుదుల రత్నమాల, మహిళలు గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిపట్ల పారదర్శకంగా వ్యవహరించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**పలిమెల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ**

**పలిమెల, జనవరి 14, (ప్రభాతవార్త)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందే ఉద్దేశంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ బుధవారం పలిమెల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణం, పరిసరాల శుభ్రత, సిబ్బంది విధి నిర్వహణ విధానం తదితర అంశాలను జిల్లా ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు.ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు స్నేహపూర్వక వాతావరణం కల్పించడంతో పాటు, త్వరిత న్యాయం, పారదర్శక సేవలు అందేలా ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఈ సందర్భంగా తెలిపారు. వారి వెంట కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ ఎన్. వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కాళేశ్వరం రైతుల ఆవేదన

**భూసేకరణపై అభ్యంతరాలు**

**న్యాయమైన నష్టపరిహారం అందించాలని కలెక్టర్ కు వినతి**

**మహాదేవపూర్, జనవరి 14, (ప్రభాతవార్త)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని వీఐపీ ఘాట్ నుండి మెయిన్ ఘాట్ వరకు ప్రతిపాదించిన శాశ్వత రోడ్డు, ఘాట్ నిర్మాణానికి వ్యతిరేకంగా స్థానిక రైతులు తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. తమ పట్టా భూములను కోల్పోతున్న తరుణంలో ప్రభుత్వం, దేవాదాయ శాఖ తమ సమస్యలను పరిగణనలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతులు లేవనెత్తుతున్న ప్రధానాంశాలు పారదర్శకత లేని సర్వే రీసర్వేకు డిమాండ్ చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబుకు వినతిని అందించినట్లు పేర్కొన్నారు.గతంలో చేపట్టిన భూసేకరణ సర్వే రైతుల సమక్షంలో జరగలేదని, తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే సర్వే నిర్వహించారని రైతులు ఆరోపించారు. తక్షణమే రైతుల సమక్షంలో పారదర్శకంగా రీసర్వే నిర్వహించాలని వారు కోరారు. ఎకరానికి రూ. 40 లక్షల నష్టపరిహారం చెల్లించాలని రైతులు విన్నవిస్తున్నారు. భూమితో పాటు శాశ్వత నిర్మాణాలు ఇళ్లు,చెట్లు, వ్యవసాయ బోర్లకు విడివిడిగా తగు నష్టపరిహారం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎలిప్యాడ్ నిర్మాణాలకు వ్యతిరేకత..గతంలో ఎలిప్యాడ్ ల వల్ల పంట నష్టం జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈ భూసేకరణలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలిప్యాడ్లు నిర్మించకూడదని రైతులు స్పష్టం చేస్తున్నారు. కేవలం రోడ్డు, ఘాట్ నిర్మాణానికి మాత్రమే తాము అంగీకరిస్తున్నట్లు వారు తెలిపారు.సాగు భూములకు ఆటంకం కలగకూడదని, జీవనోపాధి కల్పించాలని దేవాదాయ శాఖ అభివృద్ధి పనుల కోసం తమ వ్యవసాయ భూములను,వ్యాపారాలను శాశ్వతంగా కోల్పోతున్నందున, బాధిత కుటుంబాలకు ఆ శాఖలోనే ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని రైతులు విన్నవించారు. తమ డిమాండ్లను పరిష్కరించిన తర్వాతే భూసేకరణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని కాళేశ్వరం గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు, మాచర్ల అరుణ్ కుమార్ మాచర్ల కిరణ్, బండి శ్రీనివాస్, నగునూరి శరత్, తదితరులు పాల్గొన్నారు.



## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**హసన్ పర్తి, జనవరి 14, ప్రభాతవార్త.**

పశ్చిమ బెంగాల్ కు చెందిన కరుడుగట్టిన దొంగలను బుధవారం సిసిఎస్, కాకతీయ యూనివర్సిటీ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి ధారా కవిత దొంగల వివరాలను తెలిపారు. పట్టపగలు ఇంటికి తాళాలు వేసి ఉంచిన విషయాన్ని తెలుసుకొని వాటిని పగలగొట్టి విలువైన బంగారం, వెండి వస్తువులను దొంగిలించి అమ్ముకొని జల్సాలకు అలవాటు పడిన పశ్చిమ బెంగాల్ ముజ్ పారా గ్రామం, బెల దొంగ తాలూకా ముర్షిదాబాద్ జిల్లాకు చెందినవారుగా ఆమె తెలిపారు. వద్ద నుంచి 15 తులాల బంగారం, 5. 5 తులాల వెండి స్వాధీనపరచుకున్నట్లు ఆమె వెల్లడించారు. వీటి విలువ సుమారు 16 లక్షలు గా ఉంటుందన్నారు.1) ఫెరోజ్ షేక్ శ్రీ/న లాలూ షేక్, వయస్సు: 37 సం:లు, కులం: ముస్లిం,2) సుక్ చంద్ శ్రీ/న జాఫర్ షేక్, వయసు: 33 సం:లు, కులం: ముస్లిం,3)యామీన్ శ్రీ/న సలీం షేక్, వయసు: 36 సం:లు, కులం లను అరెస్టు చేసినట్లు ఆమె తెలిపారు. హిందీలో చేసిన నేరముల వివరాలు ఇలా ఉన్నాయి1అజ్గర్ షేక్, వయస్సు: 24 సం:లు, కులం: ముస్లిం, నివాసము: ముజ్ పార గ్రామం, బేలదంగా తాలూకా, ముర్షిదాబాద్ జిల్లా, పశ్చిమ బెంగాల్ రాష్టం. అను నిందితులు పరారీలో ఉన్నట్లు ఆమె తెలిపారు.

నిందితులు మద్యం, హెరాయిన్, మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి జల్సాల కోసం సులువుగా డబ్బులు సంపాదించడానికి పట్ట పగలు ఇండ్ల తాళాలు పగలగొట్టి బంగారు, వెండి నగలు దొంగలించి వాటిని అమ్ముకొని జల్సాలు తీర్చుకొంటు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. నిందితులు గతంలో వీరు పశ్చిమబెంగాల్, రాజస్థాన్, ఆంధ్రా, ఒడిస్సా, మహారాష్ట్రలలో దొంగతనాలకు పాల్పడగా పచ్చిమబెంగాల్, ఆంధ్రా, మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేసి జైలు కు పంపించడం జరిగింది. రెండు నెలల క్రితం నిందితులను పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ముజ్ పార పోలీసులు అరెస్ట్ చేయగా



రెండు నెలల పాటు జైల్ లో ఉండి బయటకు వచ్చిన తర్వాత నిందితులు ఒక ముఠాగా ఏర్పడి తెలంగాణలో దొంగతనాలు చేయాలని పథకం వేసుకొవడం జరిగినది. వారి పథకం ప్రకారం నిందితులు పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుండి హన్మకొండ కు వచ్చి 2025 డిసెంబర్ 17 న హన్మకొండ లోని కేయూ పోలీస్ స్టేషన్ ఏరియా లోని పరిమళ కాలనీ , సప్తగిరి కాలనీ లలో రెండు ఇండ్ల తాళాలు పగలగొట్టి బంగారు, వెండి నగదు దొంగిలించుకుపోయినారు. తరువాత మళ్ళీ డిసెంబర్ చివరలో హన్మకొండ కు వచ్చి దొంగతనాలు చేయడానికి ప్రయత్నించినారు కానీ అవకాశం దొరక్క తిరిగి వెళ్ళి పోయినారు.ఆ తర్వాత మరళ హన్మకొండ కు తేదీ: 1001 2026 న వచ్చి మధ్యాహ్నం హన్మకొండ గోపాలపురం, శివ సాయి కాలనీ లో ఉదయం ఒక ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోని బీరువా లో గల సుమారు 15 తులాల బంగారు నగలు, 5 తులాల వెండి నగలు, కొంత నగదు దొంగిలించినారు. దొంగతనాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ, కే యు సి ఇన్స్పెక్టర్ ఎస్ .రవి కుమార్, ఐ టి కోర్ టీం ఏ ఏ ఓ ఎండి సల్మాన్ పాషా, సిసిఎస్ ఎస్ఐ లు రాజ్ కుమార్, సాయి ప్రసన్న కుమార్, శ్రీనివాస రాజు, హెడ్ కానిస్టేబుల్లు కె .మహేశ్వర్, వి. జంపయ్య, కానిస్టేబుల్లు టి .మధుకర్, బి .చంద్రశేఖర్, ఎస్. రాములు, జి. ఉపేందర్, కే .వంశీ, జి.విశ్వేశ్వర్, జి. వినోద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్ ప్రీత్ సింగ్ అభినందించినారు.

## ట్రాఫిక్ నిబంధనలపై రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని మార్చుకోవాలి

**కేయూ జెసి చైర్మన్ కత్తెనపల్లి దామోదర్**

**జనవరి 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ట్రాఫిక్ నిబంధనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని కేయూ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్ అన్నారు. బుధవారం దామోదర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూల్స్ అతిక్రమిస్తే విధించే జరిమానా ను బ్యాంక్ అకౌంట్ కి అనుసంధానం చేయాలని చెప్పడము సరైనది కాదు అని, అన్నారు. ఎందుకంటే ప్రజల నుండి ఈ రకంగా డబ్బులు రాబట్టడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు అనిపిస్తుందని దామోదర్ అన్నారు. గత ప్రభుత్వం వాహనదారులకు రాయితీలు ప్రకటించి తద్వారా ప్రభుత్వానికి రాబడిని తెచ్చుకున్నారు. ముందుగా వాహనదారులకు జరిమానా రూపంలో భయం ఉండే విధంగా చేస్తూ తరువాత అట్టి వాహనదారులకు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా సడలింపు చేసి చలానాలు



జరిమానాలను సేకరించడం జరిగినది. కానీ రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం ద్వారా పేద మధ్యతరగతి వారికి ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదురు అవుతాయని ఈ సందర్భంగా అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను కఠినంగా పెట్టడము శుభపరిణామమే కానీ, ప్రజలను ఆర్థికంగా ఇబ్బంది పెట్టడం ద్వారా ప్రజలు మారుతారు అనుకోవడం సరైనది కాదు అని, ప్రజలలో పూర్తి అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో జరిగే పరిణామాలను వారికి వివరించడం ద్వార మార్పు ప్రజలలో వస్తుంది అని దామోదర్ అన్నారు. ముఖ్యమంత్రి చెప్పినట్టు తను ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలలో అమలు కాని వాటికి కూడా ప్రతి ఓటరుకు ప్రభుత్వ అకౌంటు లింకు చేసి ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారంగా డబ్బులు జమ అయ్యే విధంగా రేవంత్ రెడ్డి గారు దృష్టి పెట్టాలని, ఆ తరువాత ట్రాఫిక్ రూల్స్ పై చాలానాలు జరిమానాలు విధించుకోవచ్చని అన్నారు దామోదర్ హితవు పలికారు.

## తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన క్యాలెండర్ ఆవిష్కరన

**నడికూడ,జనవరి 14 (ప్రభాతవార్త ):**



తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన క్యాలెండర్‌ను ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి చేతుల మీదుగా ఘనంగాఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, జిల్లా నాయకులు సుగుణ సుధాకర్, చౌల రామారావు, హింగే రవీందర్, అంబరి శ్రీనివాస్, సురావు బాబురావు, అలాగే నడికూడ పరకాల ఎలతుత్తి మండల అధ్యక్షులు వంకే రాజు, బిక్షపతి, మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు సుధాకర్ మాధవరావు, రైతు నాయకులు లోనే సతీష్ తదితర రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం పోరాటం చేస్తుందని, రైతుల హక్కుల పరిరక్షణే లక్ష ్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. నూతన క్యాలెండర్ రైతులకు ఉపయోగపడే విధంగా రూపొందించబడిందని పేర్కొన్నారు.

## శాయంపేట వాకర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

**శాయంపేట, జనవరి 14,(ప్రభాత వార్త)**




శాయంపేట వాకర్స్ అసోసియేషన్ నూతన మండల కమిటీని మండల కేంద్రంలోని రైతు వేదికలో వాకర్ అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు బుధవారం వాకర్స్ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ హాజరై మాట్లాడారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే వాకింగ్ ను నిత్యజీవితంలో ఒక భాగంగా ఎంచుకోవాలని సూచించారు. ఈ సమావేశలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్(బుజ్జన్న), శాయంపేట సర్పంచ్ చింతల ఉమా రవిపాల్ ఉన్నారు....“ కమిటీ వివరాలు..... మండల అధ్యక్షులుగా పరకాల రఘు,ఉపాధ్యక్షులు: ఆరికిల్ల దేవయ్య, ప్రధాన కార్యదర్శి బంక రమేష్,కోశాధికారి గుడెపు వేమేందర్,కార్యవర్గ సభ్యులుగా పరికి రమేష్, కుక్కల రమేష్, బాసాని శ్రీహరి, కమిటీ సభ్యులు మారపల్లి సుధాకర్,చెన్నబోయిన సారంగపాణి, గుడెపు హరికృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మృత్యు ఘోషతో ఆర్మోగుతున్న హసన్ పర్తివరుస రోడ్డు

**హసన్ పర్తి, జనవరి 14, ప్రభాతవార్త.**

బుధవారం ఉదయం తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు నిండుకున్న రోజు, భోగిమంటలకు చిన్న పెద్ద సిద్ధమవుతున్న వేళ, పండగ పూట ప్రతి కడపకు పాలు అందించాలనే ఉద్దేశంతో ఉదయం ఆరు గంటల ప్రాంతంలో బయలుదేరిన ఓ పాలు అమ్ముకునే అతను ఇంటి నుండి బయలుదేరిన పావుగంటకు మాంసపు ముద్దలా రోడ్డుపై పడిన వైనం కేశవపూర్ గ్రామం తో పాటు హసన్ పర్తి మండలాన్ని సైతం కలచివేసింది. హనుమకొండ, కరీంనగర్ జాతీయ రహదారిపై మంగళవారం ఓ కూరగాయల వ్యాపారి రోడ్డుకు బలైన సంఘటన మండల ప్రజల మనసులో నుండి పోకముందే బుధవారం జరిగిన పల వ్యాపారి మృతి ని తలుచుకుంటే హసన్ పర్తి లో రహదారులు మృత్యు గోషాలలుగా మారాయా? అని అనిపిస్తుంది. వందల సంఖ్యలో మనుషులు మరణిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు చె లిం చకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కేశవాపూర్ గ్రామం నుంచి హనుమకొండకు పాలు తీసుకొచ్చి అమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న ఈరా కుశుడు(35) బుధవారం ఉదయం హసన్ పర్తి సమీపంలోని ఎన్ హెచ్ 563 బైపాస్ రోడ్డు వద్ద టిప్పర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించాడు

## వాకర్స్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు

**హసన్ పర్తి, జనవరి 14, ప్రభాతవార్త**

.హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పెద్ద చెరువు కట్టపై ఘనంగా భోగి వేడుకలను నిర్వహించుకున్నారు. బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో సుమారు వందమంది వాకర్స్ వాకింగ్ దుస్తులతో హాజరై భోగి మంటలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వాకర్స్ అందరూ సంక్రాంతి పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఆనంద వేడుకల్లో తేలియడారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకొని మిఠాయి పంపకాలను చేపట్టారు. నూతన కమిటీని వాకర్స్ అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిఅధ్యక్షుడిగా అరెల్లి వెంకటస్వామి, ఉపాధ్యక్షుడిగా సాయిని రామరాజు, ప్రధాన కార్యదర్శిగా పరుష సతీష్, కోశాధికారిగా కోడెల మురళి ని ఎన్నుకున్నట్లుగా సభ్యులు తెలిపారు. వీరితో పాటుగా గౌరవ గౌరవ అధ్యక్షుడిగా ఆకుతోట రమేష్, గౌరవ సలహాదారులుగా పాపిశెట్టి వెంకటేశం, రేవెల్లి ప్రకాష్ లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ వాకర్స్ ఆరోగ్య సమస్యలతో పాటు పెద్ద చెరువు కట్టపై అభివృద్ధి పనులను చిత్తశుద్ధితో పర్యవేక్షి స్తామని తెలిపారు.


## జర్నలిస్టుల అక్రమ అరెస్టును ఖండించిన ఐజేయూ నాయకులు

**హనుమకొండ బ్యూరో : జనవరి 14.(ప్రభాత వార్త)**

హైదరాబాద్ లో సీనియర్ జర్నలిస్టుల అక్రమ అరెస్టులను టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు ఒక సంయుక్త ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా హైదరాబాదులో ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి జర్నలిస్టులను ఇళ్లపై దాడి చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులను నేరస్తులుగా చూడటం సరికాదని, వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అరెస్టులను ఖండించిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణు మాధవ్, కంకనాల సంతోష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు పివి మదన్ మోహన్,ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, పిన్నా శివకుమార్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ తదితరులు ఉన్నారు

## ముల్కనూర్ గ్రంథాలయంలో వాటర్ ప్లాంట్ కి శంకుస్థాపన

**భీమదేవరపల్లి: జనవరి 14 (ప్రభాత వార్త)**



మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయం ఆవరణలో ముల్క నూర్ గ్రామ ప్రజల సౌకర్యార్థం మినరల్ వాటర్ ప్లాట్ 500 లీటర్ల సామర్థం గల నిర్మించడం కొరకు బుధవారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేముల శ్రీనివాసులు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా నూతనంగా సర్పంచి బాధ్యతలు చేపట్టిన జాలి ప్రమోద్ రెడ్డి కి శాలువాతో సత్కరించి గ్రామ అభివృద్ధికి కాను కూడా తోడ్పడతానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఉప సర్పంచ్ మమత బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొమురయ్య ,డాక్టర్ ఎదులాపురం తిరుపతి, గౌడ చంద్రబాబు, తాళ్ల విరేశం తదితరులు పాల్గొన్నారు.